తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి

సోమవారం 12 అక్టోబర్ 2026

పేజీలు : 8




# కార్మికుడిపై దాడి.. ప్రశ్నిస్తే ఎదురుదాడి ఆరోపణలు!

- ○పాల్వంచ హోటల్ యజమానుల తీరుపై కార్మిక సంఘాల ఆగ్రహం..
- ○సోషల్ మీడియాలో తీవ్ర చర్చ
- ○ఎవరికోసం హోటల్స్ బంద్ పాటిస్తున్నారు..?
- ○బాధితుడికి అండగా నిలబడని హోటల్స్ యజమానియా సంఘాలు..




**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్11 (జనంసాక్షి):** హోటళ్లలో పనిచేసే కార్మికులపై దాడులు జరుగుతున్నాయన్న ఆరోపణలు, బాధితులకు న్యాయం చేయాల్సిన వ్యాపార వర్గాల వైఖరిపై విమర్శలు పాల్వంచ పట్టణంలో చర్చనీయాంశంగా మారాయి. పట్టణంలోని ఓ ప్రముఖ బిర్యానీ రెస్టారెంట్‌లో కార్మికుడిపై యజమాని చేయి చేసుకున్నారన్న ఆరోపణలు వివాదానికి దారితీయగా, బాధితుడికి మద్దతుగా నిలవాల్సిన కొందరు హోటల్ యజమానుల తీరు భిన్నంగా ఉందంటూ కార్మికులు, కార్మిక నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దాడి ఆరోపణలపై విచారణ ఏదీ? బాధితుడికి న్యాయం ఎప్పుడు? కార్మికుడిని కొట్టారన్న ఆరోపణలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు. గతంలోనూ మద్యం మత్తులో కార్మికులపై చేయి చేసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయని, వాటిపైనా సంబంధిత అధికారులు దృష్టి సారించాలని కార్మిక వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి.

బాధితుడు అవమానాన్ని తట్టుకోలేక మీడియాను ఆశ్రయించగా, కొందరు స్థానిక నాయకులు యజమాని తీరును ఖండించినట్లు సమాచారం. అనంతరం డబ్బులు ఇస్తామని నమ్మించి బాధితుడిని ఒప్పించేందు కు ప్రయత్నించారనే ఆరోపణలు, సంభాషణలను రహస్యంగా రికార్డు చేసి సోషల్ మీడియాలో ప్రచారం చేశారనే వాదనలు కొత్త వివాదానికి తెరలేపాయి. ఈ ప్రచారంతో అసలు దాడి ఆరోపణ పక్కదారి పట్టి, బాధితుడినే తప్పుగా చిత్రీకరిస్తున్నారా? అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.దాడి జరిగిందన్న ఆరోపణ ఒకవైపు.. డబ్బుల డిమాండ్ ఆరోపణ మరోవైపు! ఈ రెండు అంశాలపై వాస్తవాలు తేల్చకుండా ఏ ఒక్కరినీ దోషిగా చిత్రీకరించడం సరికాదని కార్మిక సంఘాల నాయకులు అభిప్రాయపడుతున్నారు. కార్మికుడిపై దాడి జరిగితే దానిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సిందేనని, అదే సమయంలో డబ్బులు డిమాండ్ చేశారన్న ఆరోపణలుంటే వాటినీ ఆధారాలతో విచారించాలని కోరుతున్నారు.

ఇక రెస్టారెంట్ రోజువారీ వ్యాపారం భారీ స్థాయిలో సాగుతోందని చెబుతున్న నేపథ్యంలో, గతంలో పనిచేసిన కార్మికుల ఫోన్‌పే, గూగుల్‌పే లేదా ఇతర చెల్లింపు మార్గాలకు కస్టమర్ల బిల్లుల సొమ్ము మళ్లించారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణల్లో వాస్తవమెంత? లావాదేవీలకు సంబంధించిన ఆధారాలు ఏమిటి? అన్నది సంబంధిత అధికారులు పరిశీలించాల్సి ఉంది. ఆధారాలు లేకుండా ఈ ఆరోపణలను నిర్ధారిత వాస్తవాలుగా పరిగణించలేం.

గ్యాస్ ధరలు, నిర్వహణ ఖర్చులు పెరిగినప్పటికీ హోటళ్లలో ధరలు కొనసాగుతున్నాయని చెబుతున్న వ్యాపారులు, తమ వద్ద పనిచేసే కార్మికుల గౌరవం, భద్రత, హక్కుల విషయంలోనూ అదే బాధ్యత చూపాలనే డిమాండ్ వినిపిస్తోంది. వ్యాపారం ఎంత పెద్దదైనా కార్మికుడి ఆత్మగౌరవం కంటే గొప్పది కాదని కార్మిక నాయకులు స్పష్టం చేస్తున్నారు.

అధికారులు స్పందించాలి.. నిజానిజాలు తేల్చాలి! కార్మికుడిపై దాడి జరిగిందన్న ఆరోపణలతో పాటు, అనంతరం చోటుచేసుకున్న పరిణామాలు, ఆర్థిక లావాదేవీల ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని కార్మిక వర్గాలు కోరుతున్నాయి. సోషల్ మీడియా ప్రచారమే తీర్పుగా మారకుండా, ఆధారాల ఆధారంగా నిజాన్ని నిర్ధారించాలని విజ్ఞప్తి చేస్తున్నాయి.

పాల్వంచలో కార్మికుల హక్కుల పరిరక్షణకు బాధ్యత వహించాల్సిన వ్యవస్థలు మౌనంగా ఉంటాయా? లేక ఆరోపణలపై విచారణ జరిపి బాధితుడికి న్యాయం చేస్తాయా? అన్నది వేచి చూడాల్సి ఉంది.

## బైక్ దొంగతనం కేసును ఛేదించిన టాస్క్ ఫోర్స్, లక్ష్మీదేవిపల్లి పోలీసులు

నిందితుడి అరెస్ట్..

హోండా యూనికార్న్ మోటార్‌సైకిల్ స్వాధీనం




వార్తా లోపలి పేజీలో


తన కుమార్తె గ్రాడ్యుయేషన్ వేడుకకు

## హాజరైన మాజీమంత్రి జగదీష్ రెడ్డి




**సూర్యాపేట (జనంసాక్షి):** ఫ్రాన్స్ లో ఈడీహెచ్ఈసీ బిజినెస్ స్కూల్, లిల్లేలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి కుమార్తె గుంటకండ్ల లహరి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకుని పట్టా పొందారు.ఈ సందర్భంగా ఫ్రాన్స్ లో జరిగిన గ్రాడ్యుయేషన్ వేడుకకు మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తన సతీమణి గుంటకండ్ల సునీత, కుమారుడు గుంటకండ్ల వేమన్ రెడ్డితో కలిసి హాజరై లహరిని ప్రత్యేకంగా అభినందించారు.

## బతుకమ్మ ఆడకుండా అడ్డుకున్నారు కులం పేరుతో దూషించారు


వార్తా లోపలి పేజీలో


# భద్రాద్రి రామాలయంలో నేటి నుంచి శరన్నవరాత్రి శోభ



- ○ ఆదిలక్ష్మి అలంకారంలో అమ్మవారి తొలి దర్శనం.. 21న విజయదశమి వేడుకలు.
- ○ రేపటి నుంచి శ్రీరామాయణ మహా పారాయణం.. విజయదశమి రోజున శమీపూజ, తిరువీధి సేవ

**భద్రాచలం అక్టోబర్ 11 (జనంసాక్షి)** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం లో శరన్నవరాత్రి మహోత్సవాలకు సర్వం సిద్ధమైంది. ఆదివారం నుంచి ప్రారంభమయ్యే ఈ ఉత్సవాలను ఈ నెల 21వ తేదీ వరకు వైభవంగా నిర్వహించేందుకు దేవస్థానం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్న నేపథ్యంలో రామాలయ ఆవరణలోని వేద ఆశీర్వచన మండపంలో అమ్మవారిని భక్తులు దర్శించుకునేలా ఏర్పాట్లు చేశారు.ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు, కుంకుమార్చనలు నిర్వహించనున్నారు. సాయంత్రం దర్బారు సేవలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. తొలి రోజైన ఆదివారం అమ్మవారు ఆదిలక్ష్మి అలంకారంలో దర్శనమివ్వనున్నారు.

**రోజుకో అలంకారంలో అమ్మవారి దర్శనం**

శరన్నవరాత్రుల్లో భాగంగా అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి పూజలు నిర్వహించనున్నారు. ఆదిలక్ష్మి, సంతానలక్ష్మి, గజలక్ష్మి, ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి, విజయలక్ష్మి, ఐశ్వర్యలక్ష్మి, వీరలక్ష్మి, మహాలక్ష్మి తదితర అలంకారాల్లో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. విజయదశమి రోజున నిజరూపలక్ష్మి అలంకారంలో దర్శనం కల్పించనున్నారు.

**రేపటి నుంచి శ్రీరామాయణ మహా పారాయణం**

మారుతి సదనంలో శ్రీరామాయణ మహాపారాయణోత్సవాలు ప్రారంభం కానుండగా, సోమవారం నుంచి రామాయణ పారాయణం నిర్వహించనున్నారు. బాలకాండ, అయోధ్యకాండ, అరణ్యకాండ, కిష్కింధకాండ, సుందరకాండ, యుద్ధకాండలను పారాయణం చేయనున్నారు. సంక్షిప్త రామాయణ హవనం, పూర్ణాహుతితో పాటు విజయదశమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

**విజయదశమి రోజున తిరువీధి సేవ, శమీపూజ**

ఈ నెల 21న విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు దేవస్థానం ఏర్పాట్లు చేస్తోంది. ఆలయ అభివృద్ధి పనుల నేపథ్యంలో ఈసారి కూడా విజయదశమి రోజునే స్వామివారి తిరువీధి సేవ నిర్వహించనున్నారు. రాజగోపురం నుంచి మేళ తాళాలు, వేదమంత్రాల నడుమ స్వామివారిని దసరా మండపానికి తీసుకెళ్లనున్నారు. నిత్యకల్యాణమూర్తులకు కల్యాణం నిర్వహించిన అనంతరం మహాపట్టాభిషేకం జరపనున్నారు. సాయంత్రం విజయయాత్ర, శమీపూజ, ఆయుధపూజ, శ్రీరామలీలా మహోత్సవాలను నిర్వహించి, అనంతరం స్వామివారిని తిరిగి ఆలయానికి తీసుకురానున్నారు. శరన్నవరాత్రులు, విజయదశమి వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండటంతో దేవస్థానం అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

## కే టీ పి ఎస్ కాల్వలో ఈతకు వెళ్లి వ్యక్తి మృతి

**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 11 (జనంసాక్షి)** పాల్వంచ పట్టణ పరిధిలోని బౌద్ధుగూడెం ప్రాంతానికి చెందిన ఎడారి సుదర్శన్ రావు (43) అనే వ్యక్తి కేటీపీఎస్ (ఖుఖూ) కాల్వలో మునిగి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు మరియు కుటుంబ సభ్యుల సమాచారం ప్రకారం.. ఒడ్డుగూడెం హెచ్.నెం. 6-1-102/3 నివాసించే ఎడారి సుదర్శన్ రావు కేటీపీఎస్‌లో వెల్డింగ్ పనులు చేస్తుంటాడు. గత కొంతకాలంగా మద్యానికి బానిసైన ఆయన, అక్టోబర్ 10వ తేదీన ఉదయం 08:00 గంటలకు పనుల నిమిత్తం వెళ్లి రాత్రి ఇంటికి రాలేదు. మరుసటి రోజు (అక్టోబర్ 11) ఉదయం సుదర్శన్ రావు స్నేహితుడైన కేతుమల్ల వెంకటేశ్వర్లు ఆయన భార్య అరుణకు ఫోన్ చేసి, సుదర్శన్ రావు గలగూడెం దగ్గరలోని కేటీపీఎస్ కాల్వలో ఈత కొట్టడానికి దిగి ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయినట్లు సమాచారం అందించాడు. వెంటనే కుటుంబ సభ్యులు, స్థానికులు కేతుమల్ల వెంకటేశ్వర్లు, ఇశ్రాయేల్ బాబు, అజ్మీర్ చిన్న? తదితరుల సహాయంతో కాల్వలో నుంచి బయటకు తీసి చూడగా అప్పటికే ఆయన మృతి చెంది ఉన్నాడు.భార్య అరుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తన భర్త మద్యం మత్తులో ప్రమాదవశాత్తు కాల్వలో పడి మునిగిపోయి మృతి చెందాడని, ఈ మృతిపై ఎలాంటి అనుమానం లేదని పేర్కొనగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బైక్ దొంగతనం కేసును ఛేదించిన టాస్క్ ఫోర్స్, లక్ష్మీదేవిపల్లి పోలీసులు

## నిందితుడి అరెస్ట్.. హోండా యూనికార్న్ మోటార్‌సైకిల్ స్వాధీనం

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 11(జనంసాక్షి):** చెడు వ్యసనాలకు అలవాటుపడి, సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో మోటార్‌సైకిల్ దొంగతనానికి పాల్పడిన ఒక నిందితుడిని టాస్క్ ఫోర్స్ పోలీసులు, లక్ష్మీదేవిపల్లి పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి దొంగిలించిన హోండా యూనికార్న్ మోటార్‌సైకిల్‌ను ఆదివారం స్వాధీనం చేసుకున్నారు.

లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైం నంబర్ 174/2026 కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు చేపట్టిన చర్యల్లో జయశంకర్ కాలనీకి చెందిన తాటి బుజ్జిబాబు (33) నిందితుడిగా గుర్తించి అరెస్ట్ చేశారు.

పోలీసుల విచారణలో నిందితుడు తెలిపిన వివరాల ప్రకారం.. గతంలో కాపర్ దొంగతనం, బైక్ దొంగతనం కేసులతో పాటు హత్య కేసులోనూ అతనిపై కేసులు నమోదయ్యాయి. జైలు నుంచి విడుదలైన అనంతరం కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నప్పటికీ, వచ్చిన ఆదాయం కుటుంబ పోషణకు, తన వ్యసనాలకు సరిపోవడం లేదనే కారణంతో సులభంగా డబ్బు సంపాదించాలని దొంగతనానికి పథకం వేశాడు.

ఈ క్రమంలో 03.08.2026న మధ్యాహ్నం నుంచి సాయంత్రం మధ్య లక్ష్మీదేవిపల్లిలోని బావర్చి సెంటర్ సమీపంలో ఉన్న బిల్లా పాన్ షాప్ వద్ద నంబర్ ప్లేట్ లేని హోండా యూనికార్న్ మోటార్‌సైకిల్‌ను గుర్తించాడు. బైక్ యజమానితో పరిచయం పెంచుకుని, అతనికి మద్యం తాగించి, మద్యం మత్తులో ఉన్న సమయంలో బైక్ తాళం తీసుకుని మోటార్‌సైకిల్‌తో అక్కడి నుంచి వెళ్లిపోయాడు. మోటార్‌సైకిల్‌ను విక్రయించి డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో 10.10.2026న బయటకు తీసుకువెళ్తుండగా పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించడం గమనించి పారిపోయేందుకు ప్రయత్నించాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు అతడిని పట్టుకుని విచారించగా, మోటార్‌సైకిల్ దొంగతనానికి పాల్పడినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసి, దొంగిలించిన హోండా యూనికార్న్ మోటార్‌సైకిల్‌ను లక్ష్మీదేవిపల్లి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాహనాలు, ఇతర ఆస్తుల దొంగతనాలకు సంబంధించిన అనుమానాస్పద ఘటనలు గమనించినా, తమ ఆస్తులు చోరీకి గురైనా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు.

ఈ కేసును ఛేదించడంలో సమన్వయంతో పనిచేసిన టాస్క్ ఫోర్స్, లక్ష్మీదేవిపల్లి పోలీసులను జిల్లా ఎస్పీ అభినందించారు.



# ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతలో అర్హులైన పేదలకే ఇళ్లు మంజూరు చేయాలి

**మంత్రి పొంగులేటికి సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ వినతి**

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 11( జనంసాక్షి)**

ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతలో అనర్హులకు కాకుండా నిజమైన నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సుబ్లేడు గ్రామానికి వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, ఇళ్లు లేని నిరుపేదలకు అన్యాయం జరుగుతోందని, రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు. గ్రామాల్లో క్షేత్రస్థాయి విచారణ జరిపి నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని డిమాండ్ చేశారు. అర్హుల ఎంపికలో రాజకీయ పక్షపాతం కారణంగా గ్రామాల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతోందని ఆరోపించారు. నిజమైన లబ్ధిదారులను గుర్తించి న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గొర్రెపాటి వీరస్వామి, నందిపాటి రామకృష్ణ, దారమళ్ల కృష్ణ, గొర్రెపాటి లింగన్న, నందిపాటి వెంకన్న, మాగి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఈసీ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి

**సూర్యాపేట (జనంసాక్షి):** సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని, ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను నిలిపివేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న సీపీఎం అఖిల భారత నాయకులతో పాటు తెలంగాణకు చెందిన పలువురు నాయకులను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఆదివారం జిల్లా కేంద్రంలోని నల్లాల బావి సెంటర్‌లో సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలియజేస్తున్న నాయకులను అరెస్టు చేయడం సరికాదని అన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో నమ్మకం కలిగించేలా ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. ఓటు హక్కు పరిరక్షణకు ఎన్నికల సంఘం బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. అరెస్టు చేసిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని అన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చూడాలని, ప్రజల్లో ఆందోళనలు, అనుమానాలు కలిగిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని కోరారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం వామ పక్షాలు, ప్రజాసంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, జె.నరసింహారావు, మద్దెల జ్యోతి, ప్రజాసంఘాల నాయకులు మడ్డి అంజిబాబు, మల్లయ్య, వెంకన్న, పాషా, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## కేఎస్ యూత్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలు

**హాలియా అక్టోబర్ 11 జనంసాక్షి**

హాలియా మున్సిపాలిటీ సాగర్ రోడ్డులోని కేఎస్ యూత్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటిరోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా యూత్ సభ్యులు, మహిళలు సుమారు 25 మంది భవాని మాత మాలలను ధరించారు. తెల్లవారుజామున ఐదు గంటలకు అమ్మవారి వద్ద పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. అదేవిధంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కొచ్చర్ల హరీష్, గోపిశెట్టి మధు, శంకర్, ప్రశాంత్, గోపాల్, అనిల్, రాకేష్, శరత్, రాజు, సాయి, గణేష్, విజయలక్ష్మి, హైమావతి, భ్రమరాంబ, అలివేలు, సంధ్య, మనెమ్మ తదితరులు పాల్గొన్నారు



## వనదుర్గా అమ్మవారి దేవస్థానంలో 28వ దసరా ఉత్సవాలు వైభవంగా ప్రారంభం



మేళ్లచెరువు **అక్టోబర్ 11 (జనంసాక్షి)** మండల కేంద్రంలోని శ్రీ వనదుర్గా అమ్మవారి దేవస్థానంలో 28వ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ఉదయం గణపతి పూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, దీక్షాధారణ అనంతరం అమ్మవారికి 60 లీటర్ల పాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం రజిత కవచాలంకృత వనదుర్గా అమ్మవారి దర్శనం భక్తులకు కనువిందు చేసింది. అనంతరం శక్తి పంచాయతన పూర్వక చండీ, రాజశ్యామల, వనదుర్గా, ప్రత్యంగిరా, శూలినీ దుర్గా ప్రధాన దేవతా కలశ స్థాపన, శ్రీచక్రార్చన, మంత్రపుష్పం, నీరాజనం, తీర్థప్రసాద వితరణతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాల్లో బ్రహ్మశ్రీ వేదమూర్తులు కొంకపాక రాధాకృష్ణమూర్తి, సీతాకుమారి, భానుకిరణ్ శర్మ, వీణ, సాయి శ్రీనివాస వెంకట రామశర్మ మరియు గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్నూరు కాపు కార్పొరేషన్‌కు రూ.1,000 కోట్లు కేటాయించాలి

- ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న యువతకు అండగా నిలవాలి
- సమాజ అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తా: కొండ దేవయ్య పటేల్



**భద్రాచలం అక్టోబర్ 11 (జనంసాక్షి)**

మున్నూరు కాపుల ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి ప్రభుత్వం తక్షణమే మున్నూరు కాపు కార్పొరేషన్‌కు రూ.1,000 కోట్ల నిధులు కేటాయించాలని తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ డిమాండ్ చేశారు. భద్రాచలంలోని ప్రముఖ వైద్యుడు డాక్టర్ పిన్నింటి రాజశేఖర్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

**- ఉపాధి లేక యువతకు ఇబ్బందులు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మున్నూరు కాపు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని దేవయ్య పటేల్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తమ సమాజానికి న్యాయం జరుగుతుందని ఆశించినప్పటికీ, ఆశించిన స్థాయిలో ప్రయోజనాలు చేకూరలేదన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే విధానాన్ని కొనసాగిస్తోందని విమర్శించారు. కార్పొరేషన్ ఏర్పాటు ప్రకటనలకే పరిమితం కాకుండా, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తక్షణమే రూ.1,000 కోట్ల నిధులు విడుదల చేయాలని కోరారు.

**- జనాభా లెక్కల్లో అన్యాయం జరుగుతోంది**

తెలంగాణలో మున్నూరు కాపుల జనాభా 40 నుంచి 50 లక్షల వరకు ఉంటుందని, అయితే గత కేసీఆర్ ప్రభుత్వం 23 లక్షలుగా, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం 13 లక్షలుగా చూపించడం శోచనీయమని ఆయన విమర్శించారు. సమాజ జనాభాకు అనుగుణంగా సంక్షేమ పథకాలు, నిధుల కేటాయింపులు ఉండాలని అభిప్రాయపడ్డారు.

**- సమాజ సేవకు అంకితమవుతా**

మున్నూరు కాపు సమాజానికి సేవకుడిగా ఉంటూ, హక్కుల సాధనతో పాటు ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని దేవయ్య పటేల్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపుల వివరాలను సేకరించేందుకు కుటుంబ సభ్యత్వ వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. ప్రతి ఒక్కరూ వెబ్‌సైట్‌లో తమ వివరాలను నమోదు చేసుకొని సమాజ ఐక్యతకు సహకరించాలని పిలుపునిచ్చారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఐక్యతను చాటుతూ ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకొని తమ భవిష్యత్తును నిర్దేశించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు డాక్టర్ పిన్నింటి రాజశేఖర్, తమ్ముళ్ల వెంకటేశ్వరరావు (టీవీ), ధనం అడబాల వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి కృష్ణ రామలింగేశ్వరరావు, బందు వెంకటేశ్వర రావు, శశిధర్, ప్రసాద్, అక్కయ్య, వారాల వేణు, శ్రీకాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎండిపోతున్న పత్తి పంటలు.. రైతులను ఆదుకోవాలి

## పంట నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించాలి

## సీపీఎం సీనియర్ నాయకుడు వేములకొండ పుల్లయ్య

**తిరుమలగిరి(సాగర్), అక్టోబర్ 11 (జనంసాక్షి):** పత్తి పంటలు ఎండిపోవడంతో తీవ్రంగా నష్టపోతున్న రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సీపీఎం సీనియర్ నాయకుడు వేములకొండ పుల్లయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని ఎండిపోయిన పత్తి పొలాలను పరిశీలించి, పంట నష్టానికి గల కారణాలను రైతులను అడిగి తెలుసుకున్నారు.ఆరుగాలం కష్టపడి పంట సాగు చేసిన రైతులకు కనీసం పెట్టుబడి ఖర్చులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పుల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి సాగు కోసం విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీలకు రైతులు భారీగా పెట్టుబడులు పెట్టారని తెలిపారు. తీరా పంట చేతికొచ్చే సమయంలో పత్తి పొలాలు ఎండిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎండిపోయిన పత్తి పంటలను పరిశీలించి, పంట నష్టాన్ని సమగ్రంగా అంచనా వేయాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం తగిన పరిహారం అందించాలని కోరారు. పంట నష్టంతో అప్పుల ఊబిలో కూరుకుపోతున్న రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని అన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు సీపీఎం రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని పుల్లయ్య స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బుర్రి సైదయ్య, చాంద్‌బాషా, పద్మ, వనమాల మహేష్, లక్ష్మమ్మ, రావులమ్మ, రమణ, బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జయ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**సూర్యాపేట(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని జయ పాఠశాలలో ఆదివారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల పువ్వులతో బతుకమ్మలను అలంకరించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో తమ తోటి మిత్రులతో కలిసి బతుకమ్మ పాటలను పాడుతూ నృత్యం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండ్ జయ వేణుగోపాల్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని అన్నారు. తెలంగాణ ఆడపడుచులందరూ చిన్న పెద్ద అనే తేడా లేకుండా సంతోషంగా జరుపుకునే పెద్ద పండుగ బతుకమ్మ అని అన్నారు.బతుకమ్మ పండుగ యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు తెలిసేలా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు



**యాదగిరిగుట్ట అక్టోబర్ 11 (జనంసాక్షి)** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం లోని తుర్కపల్లి మండలం లోని కాంగ్రెస్ పార్టీ కి చెందిన 100 మంది కార్యకర్తలు ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. యాదగిరిగుట్ట లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మెన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలకు బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన గొంగిడి మహేందర్ రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు పూర్తయినున్న పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందడం లేదని ఆరోపించారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి ప్రజలకు కనిపిస్తుందన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు.

# జిల్లా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గిరి ప్రదక్షిణ

○కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని లక్ష్మీనరసింహుడికి పూజలు

○యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం: గొంగిడి సునీత



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 11 (జనంసాక్షి):** యాదాద్రి భువనగిరి జిల్లా ఏర్పడి పదేళ్ళు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆదివారం బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయ కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ చేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని, రాష్ట్ర ప్రజలకు సుభిక్షమైన పాలన అందించాలని పూజలు నిర్వహించారు.జిల్లా ఏర్పాటు ప్రజలకు ప్రయోజనకరంగిరి ప్రదక్షిణ అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్, పాలనను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో కొత్త గ్రామ పంచాయతీలు, మండలాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాలను ఏర్పాటు చేశారని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాను ఏర్పాటు చేయడం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో అనుకూలమైన నిర్ణయమని పేర్కొన్నారు.యాదాద్రి ఆలయ అభివృద్ధి కేసీఆర్‌తోనే..తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని గొప్పగా అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని ఆమె అన్నారు. జిల్లా ఏర్పడి పదేళ్లు పూర్తయినా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా దశాబ్ది ఉత్సవాలను నిర్వహించకపోవడం విచారకరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి పాలనను విమర్శిస్తూ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాట పాడారు.

# బతుకమ్మ వేడుకల్లో కులవివక్ష దళిత మహిళలకు అవమానం - కెవిపిఎస్



**భువనగిరి, అక్టోబర్ 11(జనంసాక్షి)** పండుగలు, పబ్బాలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించాల్సింది పోయి కులవివక్షకు వేదికగా మారడం విచారకరమని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు దుబ్బలింగం, కార్యదర్శి అన్నపుట్ల కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలోని మోత్కూరు మండలం అమ్మనబోలు గ్రామంలో బతుకమ్మ వేడుకల సందర్భంగా దళిత మహిళా ప్రజాప్రతినిధుల పట్ల కులవివక్ష ప్రదర్శించారంటూ వారు తీవ్రంగా ఖండించారు.

కెవిపిఎస్ నాయకులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం రాత్రి అమ్మనబోలు గ్రామ పంచాయతీ వద్ద మహిళలు బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటున్న సమయంలో గ్రామ సర్పంచ్ మామిడాల నర్సమ్మ, వార్డు సభ్యురాలు బొజ్జ శ్రీలత తమ బతుకమ్మలతో అక్కడికి చేరి ఇతర మహిళలతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. అయితే, కొందరు బీసీ వర్గాల మహిళలు వారిని ఉద్దేశించి కులం పేరుతో దూషిస్తూ, తమతో కలిసి బతుకమ్మ ఆడటంపై అభ్యంతరం వ్యక్తం చేసి అవమానించారని కెవిపిఎస్ నాయకులు ఆరోపించారు.

సర్పంచ్, వార్డు సభ్యురాలు ఇద్దరూ ఎస్సీ సామాజిక వర్గానికి చెందినవారైనందునే ఈ వివక్ష చోటుచేసుకుందని వారు పేర్కొన్నారు. సాధారణంగా రాత్రి 11 గంటల సమయంలో బతుకమ్మల నిమజ్జనం జరిగే చోట, దళిత మహిళా ప్రజాప్రతినిధులు వేడుకల్లో పాల్గొన్నారనే కారణంతో బీసీ వర్గాల మహిళలు తమ బతుకమ్మలను సాయంత్రం ఏడు గంటలకే నిమజ్జనం చేయాల్సి వచ్చిందని ఆరోపించారు.

**రాజ్యాంగ విలువలకు విరుద్ధం**

రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన మహిళా ప్రజా ప్రతినిధులకే కులవివక్ష ఎదురవుతుండటం సమాజంలో ఇంకా కొనసాగుతున్న అంటరానితనానికి నిదర్శనమని దుబ్బలింగం, అన్నపుట్ల కృష్ణ అన్నారు. ప్రపంచ దేశాలు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ముందుకు సాగుతుంటే, మన సమాజంలో కులం పేరుతో వివక్ష చూపడం విచారకరమని పేర్కొన్నారు. హిందువులమంతా బంధువులం అని చెప్పే నాయకులు ఇలాంటి ఘటనలపై స్పందించి, కులవివక్ష నిర్మూలనకు ఆచరణాత్మక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.దళితుల రక్షణ కోసం రాజ్యాంగం, చట్టాలు కల్పించిన ప్పటికీ వివక్ష, దాడులు కొనసాగుతుండటం ఆందోళనకరమని వారు అన్నారు. చట్టాలను పకడ్బందీగా అమలు చేయడంలో ప్రభుత్వాలు, అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

**బాధ్యులను అరెస్టు చేయాలి**

అమ్మనబోలు ఘటనపై సమగ్ర విచారణ జరిపి, ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని కెవిపిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని, స్పందించకపోతే యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గ్యారా అశోక్, జిల్లా కమిటీ సభ్యుడు కోట కిష్టయ్య పాల్గొన్నారు.

# బాలాత్రిపుర సుందరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



**యాదగిరిగుట్ట ఆలయం అక్టోబర్ 11 (జనంసాక్షి):** యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అనుబంధ ఆలయమైన పర్వత వర్ధని సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు ఉదయం బాలాత్రిపుర సుందరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు అమ్మవారు. విఘ్నేశ్వర పూజ,స్వస్తి వాచనము పంచగవ్యప్రాశన, అఖండ దీపారాధన, అంకురారోపణము, మండపారాధన, కలశ స్థాపన శ్రీదేవీపూజ, బాలాత్రిపుర సుందరీ దేవి మూలమంత్ర జప, సప్తశతీ, లలితా పారాయణముల తో ఉత్సవాలను ప్రారంభించారు. పూజల్లో ఆలయ ఈఓ భవాని శంకర్, ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి, ఆలయ అధికారులు, అనేక మంది భక్తులు పాల్గొన్నారు.

## రూ.25 లక్షల వంతెన శిలాఫలకంపై

# దళిత సర్పంచ్ పేరు ఏదీ?



○ఇరువైపులా సిమెంట్ రోడ్లు లేకుండానే ప్రారంభోత్సవం.. ○అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్థుల అభ్యంతరం.

○స్థానిక కార్యకర్తలకు ప్రాధాన్యమేదీ? ○కాంట్రాక్టు పనుల కేటాయింపుపైనా కాంగ్రెస్ శ్రేణుల్లో అసంతృప్తి!

**అశ్వాపురం, అక్టోబర్ 11(జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మల్లెలమడుగు గ్రామపంచాయతీ పరిధిలోని మల్లన్న గుడి సమీపంలో నిర్మించిన హై లెవెల్ వంతెన ప్రారంభోత్సవం పలు వివాదాలకు కేంద్రంగా మారింది. గిరిజన అభివృద్ధి నిధులతో సుమారు రూ.25 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన ఈ వంతెనను ఆదివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అయితే ప్రారంభోత్సవ శిలాఫలకంపై స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ పేరు లేకపోవడం, వంతెనకు ఇరువైపులా సిమెంట్ రోడ్లు నిర్మించకపోవడం పట్ల గ్రామస్థులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

**శిలాఫలకంపై సర్పంచ్ పేరు లేకపోవడంపై అభ్యంతరాలు**
గ్రామానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రథమ పౌరుడైన సర్పంచ్ పేరును శిలాఫలకంపై పొందుపరచకపోవడం చర్చనీయాంశంగా మారింది. ప్రజాప్రతినిధుల పేర్లు, హోదాలకు సంబంధించి వర్తించే నిబంధనలు, ప్రోటోకాల్‌ను అధికారులు సక్రమంగా పాటించారా? అనే ప్రశ్నలు గ్రామస్థుల నుంచి వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారుల పర్యవేక్షణలో లోపాలు ఉన్నాయా? అన్న అంశంపై స్పష్టత రావాల్సి ఉంది. సర్పంచ్ దళిత వర్గానికి చెందిన వ్యక్తి కావడంతోనే ఆయన పేరును విస్మరించారా? అని కొందరు గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తూ, ఇది వివక్షకు తావిచ్చే చర్యగా మారకూడదని పేర్కొంటున్నారు. అయితే పేరు లేకపోవడానికి గల కారణాలపై సంబంధిత అధికారుల వివరణ వెలువడాల్సి ఉంది. ఈ అంశంపై అధికారులు స్పందించి వాస్తవాలను వెల్లడించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

**రూ.25 లక్షల వంతెనకు ఇరువైపులా సిమెంట్ రోడ్లు ఏవీ?**
వంతెన నిర్మాణం పూర్తయినప్పటికీ, దానికి ఇరువైపులా సిమెంట్ రోడ్లు లేకపోవడంపై స్థానికులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. వంతెనను వినియోగించే ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు కలగకుండా అనుసంధాన రహదారులను కూడా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు.
వంతెన నిర్మాణ పనుల్లో భాగంగా ఇరువైపులా రోడ్ల నిర్మాణానికి అనుమతి ఉందా? అంచనా వ్యయంలో ఆ పనులు చేర్చారా? లేక ప్రత్యేకంగా పనులు చేపట్టాల్సి ఉందా? అనే విషయాలను అధికారులు స్పష్టం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. అనుమతులు, అంచనా వ్యయం, పనుల కొలతలు, ఒప్పందంలోని నిబంధనలను పరిశీలించి వాస్తవ పరిస్థితిని వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు.

**నిర్మాణ నాణ్యతపై తనిఖీలు చేపట్టాలి**
వంతెన నిర్మాణం నాణ్యతపై కూడా సంబంధిత అధికారులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక అనుమతులు, నాణ్యతా ప్రమాణాలు, పనుల కొలతలు, వినియోగించిన నిర్మాణ సామగ్రి వివరాలను పరిశీలించాలని సూచిస్తున్నారు. భారీ వాహనాల రాకపోకలను తట్టుకునే సామర్థ్యం వంతెనకు ఉందా? నిర్మాణం ఆమోదించిన ప్రణాళిక ప్రకారమే జరిగిందా? అనే అంశాలపై సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.
అయితే వంతెన నాణ్యతలో లోపాలున్నట్లు నిర్ధారణ కాలేదు. అందువల్ల ఆరోపణల ఆధారంగా కాకుండా సాంకేతిక పరిశీలన, నాణ్యతా పరీక్షల నివేదికల ఆధారంగా వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది.



**స్థానిక కాంగ్రెస్ శ్రేణుల్లోనూ అసంతృప్తి?**
మరోవైపు, గ్రామంలో అభివృద్ధి పనులు, కాంట్రాక్టుల కేటాయింపు విషయంలో స్థానికంగా పార్టీ కోసం పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు తగిన ప్రాధాన్యం దక్కడం లేదనే అసంతృప్తి వ్యక్తమవుతున్నట్లు సమాచారం. స్థానికంగా అందుబాటులో ఉన్నవారిని పక్కనపెట్టి ఇతర ప్రాంతాల వారికి పనులు అప్పగిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే కాంట్రాక్టుల కేటాయింపునకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది.
పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను గుర్తించి, వారిని అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని కొందరు స్థానిక నాయకులు అభిప్రాయపడుతున్నారు. పార్టీ కార్యక్రమాలకు స్థానిక శ్రేణులను సమన్వయంతో ఆహ్వానించడం, వారి సమస్యలను వినడం, గ్రామాభివృద్ధిలో అందరినీ భాగస్వాములను చేయడం అవసరమని పేర్కొంటున్నారు.గ్రామస్థాయి నాయకత్వం కార్యకర్తల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని, అభివృద్ధి పనుల విషయంలో పారదర్శకత పాటించాలని వారు కోరుతున్నారు. పార్టీ కోసం పనిచేసిన వారిని విస్మరిస్తే భవిష్యత్తులో సంస్థాగతంగా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని కొందరు సీనియర్ కార్యకర్తలు అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తోంది.

**అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలి**
ఒకవైపు వంతెన ప్రారంభోత్సవ శిలాఫలకంపై సర్పంచ్ పేరు లేకపోవడం, మరోవైపు ఇరువైపులా సిమెంట్ రోడ్లు నిర్మించకపోవడం, నిర్మాణ నాణ్యతపై తనిఖీలు కోరడం వంటి అంశాలు స్థానికంగా చర్చకు దారితీశాయి. ఈ నేపథ్యంలో సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు శిలాఫలకంపై పేరు లేకపోవడానికి గల కారణాలను వెల్లడించడంతోపాటు, పనుల అంచనా వ్యయం, అనుమతులు, కొలతలు, నిర్మాణ నాణ్యతపై సమగ్ర పరిశీలన చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.
అనుసంధాన రహదారుల నిర్మాణం అంచనాలో భాగమైతే వెంటనే పనులు పూర్తి చేయాలని, అదనపు అనుమతులు అవసరమైతే వాటి ప్రక్రియను స్పష్టం చేయాలని సూచిస్తున్నారు. అలాగే ప్రజాప్రతినిధులకు వర్తించే ప్రోటోకాల్‌ను పాటిస్తూ భవిష్యత్తులో ఇటువంటి వివాదాలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.మల్లెలమడుగు గ్రామంలో తలెత్తిన ఈ అంశాలపై సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి వాస్తవాలను వెల్లడిస్తారా? వంతెనకు సంబంధించిన సమస్యలను పరిష్కరించి ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయం కల్పిస్తారా? అన్నది వేచి చూడాల్సి ఉంది.

---

### రేస్ ఐఐటీ & మెడికల్ అకాడమీ గర్ల్స్ క్యాంపస్‌లో

## అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

**కోదాడ,( జనంసాక్షి):**
కోదాడ పట్టణం నయా నగర్ లో ఉన్న రేస్ బాలికల క్యాంపస్‌లో తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా కళాశాల ఆవరణలో ఆదివారం విద్యార్థినులు, అత్యంత వైభవంగా నిర్వహించారు. రంగురంగుల పూల గుబాళింపులు, విద్యార్థినుల కోలాట నృత్యాలు మరియు సాంప్రదాయ బతుకమ్మ పాటలతో మారుమోగిపోయింది తంగేడు, గునుగు, బంతి, చామంతి లాంటి వివిధ రకాల సహజసిద్ధమైన పూలను సేకరించి, ఆకర్షణీయమైన బతుకమ్మలను తీర్చిదిద్దారు.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రేస్ విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంతవెంకట రెడ్డి గారు పాల్గొన్నారు.అనంతరం మాట్లాడుతూ విద్యాబోధనతో పాటు విద్యార్థులకు మన పూర్వీకుల నుంచి వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను పరిచయం చేయడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధించే ఇటువంటి గొప్ప పండుగలను జరుపుకోవడం ద్వారా విద్యార్థులలో ఐక్యత,సృజనాత్మకత పెంపొందుతాయని అన్నారు.
ఈ కార్యక్రమంలోబండారు కవిత రెడ్డి, సౌమ్య, ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్,, మణీ లు పాల్గొన్నారు.



---

## తెట్టెలపాడులో దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు

○భక్తిపారవశ్యంలో తెట్టెలపాడు!

ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న

దుర్గామాత మండపాలు

○శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం, రాజీ యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు..

○తొలి పూజలు నిర్వహించిన దేవరశెట్టి నరసయ్య, ముత్తమ్మ దంపతులు



**తిరుమలాయపాలెం, అక్టోబరు 11( జనంసాక్షి):**
అమ్మవారి నామస్మరణతో పులకించింది.. మంగళ హారతుల వెలుగుల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.. భక్తుల పూజలు, జయజయధ్వానాలతో పల్లెలో పండుగ వాతావరణం నెలకొంది. దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం తెట్టెలపాడు గ్రామంలో భక్తి భావం వెల్లివిరిసింది. గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంతోపాటు రాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం అలుముకుంది.

**సంప్రదాయబద్ధంగా తొలి పూజలు..**
శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దేవరశెట్టి నరసయ్య, ముత్తమ్మ దంపతులు పీటలపై ఆసీనులై తొలి పూజలను ఘనంగా నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా అమ్మవారిని పూజించి, ప్రత్యేక అర్చనలు సమర్పించారు. లోకకల్యాణం, గ్రామ ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, పాడిపంటల సమృద్ధిని కాంక్షిస్తూ అమ్మవారిని ప్రార్థించారు. భక్తిశ్రద్ధలతో సాగిన పూజా కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

**భక్తి.. సంప్రదాయం.. సమష్టి సంబరం!**
దుర్గామాత శరన్నవరాత్రులు కేవలం పూజలకే పరిమితం కాకుండా భక్తిని, సంప్రదాయాన్ని, సామాజిక ఐక్యతను చాటిచెప్పే పర్వదినాలు. అమ్మవారి మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ తమ భక్తిభావాన్ని చాటుకున్నారు. గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొనగా, ఉత్సవాలు పల్లె సంస్కృతికి ప్రతీకగా నిలిచాయి. భక్తులంతా ఒక్కచోట చేరి అమ్మవారిని ఆరాధించడం గ్రామంలో ఐక్యతా భావాన్ని ప్రతిబింబించింది.

**ప్రముఖుల ప్రత్యేక పూజలు...**
ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిర్రా నర్సమ్మ, కృష్ణయ్య ఉపసర్పంచ్ అంతంగి లక్ష్మీనారాయణ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బిల్లగిరి ధనుంజయ్ ధనుంజయ్ పాల్గొని దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఉత్సవాల్లో భక్తులు పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందారు ఈ కార్యక్రమం లోనిర్వాహకులు కుసులూరి నాగమణి ఈర్ల ఉమా గుంటి పుల్లయ్య గ్రామ సర్పంచ్ చిర్ర నర్సమ్మ చిన్నారి కృష్ణయ్య ఉప సర్పంచ్ పంతంగి లక్ష్మీనారాయణ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లగిరి ధనుంజయ్ రెడ్డి మల్ల నరేందర్ ఏర్ల వీరబాబు పీర్ల పాప గోకినపల్లి సురేష్ స్వామి భక్తజన బృంద సభ్యులు పాల్గొన్నారు రాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా దుర్గ మాత పూజలు
ఈ సందర్భంగా చిట్యాలపాడు గ్రామానికి చెందిన దేవరశెట్టి నరసయ్య ముత్తమ్మ దంపతులు పీటల మీద కూర్చున్నారు ఈ కార్యక్రమంలో రాజీవ్ యూత్ సభ్యులు ఆ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 50 ఏళ్ల క్రితం ఇచ్చిన స్థలంలో షెడ్డు వేస్తే అభ్యంతరమా?

○ పేదవాడినైన నాకు ప్రభుత్వం న్యాయం చేయాలి..

○ విలేకరుల సమావేశంలో భగవంతయ్య ఆవేదన..

**భద్రాచలం అక్టోబర్ 11 (జనంసాక్షి)**

తన తల్లికి 50 ఏళ్ల క్రితం ఇచ్చిన ఐదు సెంట్ల స్థలంలో రేకుల షెడ్డు నిర్మించుకుంటే అధికారులు ప్రభుత్వ భూమి అంటూ బోర్డు ఏర్పాటు చేశారని, దీంతో తనకు అన్యాయం జరుగుతోందని భద్రాచలానికి చెందిన భగవంతయ్య ఆవేదన వ్యక్తం చేశారు. పేదవాడినైన తనకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. ఆదివారం భద్రాచలంలోని భద్రగిరి మార్ట్ పక్కన ఉన్న వివాదాస్పద స్థలం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో తన తల్లికి ఇచ్చిన స్థలంలో తాము గుడిసెలో నివసించేవారమని, ప్రస్తుతం రేకుల షెడ్డు నిర్మించుకున్నట్లు తెలిపారు. నిర్మాణానికి ముందు పంచాయతీ అధికారుల అనుమతి తీసుకున్నానని, తహసీల్దారుకు కూడా విషయం తెలియజేశానని పేర్కొన్నారు. నిర్మాణ సమయంలో అధికారులు నోటీసులు ఇవ్వడంతో తన వద్ద ఉన్న స్థలానికి సంబంధించిన ఆధారాలను సబ్ కలెక్టర్, తహసీల్దారుకు అందజేశానని తెలిపారు. ఈ వ్యవహారంపై హైకోర్టును ఆశ్రయించి ఆదేశాలు పొందినట్లు, మరోసారి రిట్ పిటిషన్ వేయగా దానిపై 80 రోజుల గడువు ఉన్నప్పటికీ శనివారం అధికారులు వచ్చి స్థలంలో ప్రభుత్వ భూమి అంటూ బోర్డు ఏర్పాటు చేశారని ఆరోపించారు. ఇప్పటికే శస్త్రచికిత్స చేయించుకుని వైద్య చికిత్స పొందుతున్నానని, తన వద్ద ఉన్న ఆధారాలను అధికారులకు సమర్పించినప్పటికీ స్థలాన్ని



కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు గతంలో వివిధ కాలనీల్లో స్థలాలు కేటాయించినట్లుగానే తన తల్లికి ఇచ్చిన స్థలంపై కూడా న్యాయబద్ధంగా పరిశీలించి, తనకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని భగవంతయ్య కోరారు.

## ఆర్టీసీ బస్టాండులో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**భద్రాచలం అక్టోబర్ 11 జనంసాక్షి**

ల భద్రాచలం ఆర్టీసీ బస్టాండులో ఆదివారం ఆపస్మారక స్థితిలో కనిపించిన గుర్తు తెలియని వ్యక్తి భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి వయస్సు 45 ఏళ్ల నుంచి 50 ఏళ్ల మధ్య ఉండగా, పసుపు రంగు టీ షర్టు, గులాబీ రంగు గళ్ల లుంగీ ధరించి ఉన్నాడు. మృతుడి వివరాలు తెలిసిన వారు 8712882108, 8712882105లో సంప్రదించాలని పట్టణ సీఐ ఎస్. రాజు కోరారు.

## కరెంటు కోతలు నివారించి రైతులను ఆదుకోవాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**



రాష్ట్రవ్యాప్తంగా ఏర్పడిన కరువు, విద్యుత్ సమస్య మూలంగా రైతులు, కూలీలు అనేక ఇబ్బందులకు గురై వలసలు వెళ్లే పరిస్థితి నెలకొందని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు. సూర్యాపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి, వలసల నివారణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. కరువు, కరెంటు కోతలు, నీటి కొరత పరిస్థితుల తీవ్రతను గురించి ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లాకు నీళ్లు అందించాల్సిన నాగార్జునసాగర్ ఎడమ కాలువ నీళ్లు రాకపోవడం మూలంగా వేల ఎకరాలలో పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికను ఎడమ కాలువకు 15 రోజుల నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలన్నారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు కింద కూడా నీరు అందకపోవడం మూలంగా పంటలు ఎండిపోతున్న పరిస్థితి ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం 24 గంటల కరెంటు అందించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. వెంటనే కరువు తీవ్రతను బట్టి రాష్ట్ర ప్రభుత్వం కరువు జిల్లాగా ప్రకటించి వలసలు నివారించడానికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.

## అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలి - మాజీ ఎమ్మెల్యే

**చిలుకూరు, అక్టోబర్ 11(జనంసాక్షి):**

ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించేందుకు పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం చిలుకూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల నాయకులతో కలిసి పట్టభద్రుల ఓటరు నమోదు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు నమోదు కేవలం ఒక ప్రక్రియ మాత్రమే కాదని, ప్రజాస్వామ్యంలో తమ హక్కులను వినియోగించుకునేందుకు పట్టభద్రులకు లభించిన ముఖ్యమైన అవకాశమని పేర్కొన్నారు. విద్యావంతులైన యువత, ఉద్యోగులు, నిరుద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రైవేటు రంగంలో పనిచేస్తున్నవారు, వివిధ వృత్తుల్లో కొనసాగుతున్న పట్టభద్రులు ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించాలని బొల్లం మల్లయ్య యాదవ్ సూచించారు. ఉపాధి అవకాశాలు, నిరుద్యోగ సమస్యలు, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, విద్యారంగ సమస్యలు, ఉద్యోగుల హక్కులు వంటి అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచేందుకు ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు కావాలని అన్నారు. ఓటరు నమోదు కోసం చివరి వరకు వేచి చూడకుండా ఇప్పటి నుంచే గ్రామాలు, వార్డుల వారీగా అర్హులైన పట్టభద్రులను గుర్తించాలని నాయకులకు సూచించారు. ఇప్పటికే నమోదైనవారితో పాటు ఇంకా నమోదు కానివారిని గుర్తించి నమోదు చేయాలని అన్నారు. ప్రతి నాయకుడు తన పరిధిలోని పట్టభద్రులను కలిసి నమోదు ప్రక్రియపై వివరించాలని తెలిపారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని బొల్లం మల్లయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఓటరు నమోదు కార్యక్రమం కీలకమని పేర్కొంటూ, ప్రతి గ్రామంలో పట్టభద్రులతో సమావేశాలు నిర్వహించి, నమోదు ప్రాధాన్యతపై నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అక్కినపల్లి జానకిరామాచారి, మాజీ జడ్పీటీసీ బట్టు శివాజీ నాయక్, మాజీ ఎంపిపి కోండా అన్నపూర్ణ,మాదవగూడెం సర్పంచ్ వీరబాబు,గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లంకొండ నాగయ్య,తాళ్లూరి శ్రీను, పల్లా రంగయ్య, సతీష్,వాస్, బాలాజీ,మాజీ మైనార్టీ అధ్యక్షుడు షేక్ పాషా,పులగం రవీందర్,వార్డు సభ్యుల ఫోరం అధ్యక్షుడు బెల్లంకొండ సైదులు,గన్నా కోటేష్ వర్మ,తిపిరిశెట్టి కిరణ్,అంబాల వెంకటి,తాళ్ళూరి ప్రసాద్ దేశ బోయిన ముత్తయ్య,గండ్రా యాదగిరి,కడారి లింగయ్య,లింగరాజు, బాషబోయిన నర్సయ్య, ముక్క పిచ్చయ్య, రాములు, మేకపోతుల శ్రీను, గుండు శ్రీను, యాలాద్రి, పిల్లుట్ల సైదులు,రాయబారపు శ్రీహరి, వేముల పుల్లారావు, వేముల రామారావు తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**

దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు గుడుగుంట్ల గోవర్ధన్ గౌడ్ అన్నారు. దుర్గా భవాని అమ్మవారి నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని 47వ వార్డులో ఆదివారం దుర్గామాత విగ్రహం వద్ద విగ్రహ దాత ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు గుడుగుంట్ల గోవర్ధన్ గౌడ్ దంపతులు మొదటి రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి కృపకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**బొమ్మలరామారం అక్టోబర్ 11 (జనంసాక్షి)**

మండలం సోలిపేట గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు సర్పంచ్ పావని ఇంద్రసేనారెడ్డి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పావని ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతి పేద కుటుంబానికి అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శిరీష రాజు యాదవ్, వార్డు సభ్యులు స్వామి నాయక్ గ్రామస్తులు గూడూరు ఆంజనేయులు గౌడ్, రామకృష్ణ ,మహేష్, అనుష, మమత రమేష్, వార్డు సభ్యులు పలువురు గ్రామ పెద్దలు , యువకులు మహిళలు పాల్గొన్నారు.

# పెంపకందారుల ఇబ్బందులు తీర్చడమే ప్రభుత్వ ధ్యేయం

○చౌటుప్పల్‌లో రూ. 50 లక్షలతో నిర్మించిన నూతన గొర్రెల మార్కెట్ యార్డ్ ప్రారంభం

○వ్యాపారులు, పెంపకందారులు నూతన వసతులను సద్వినియోగం చేసుకోవాలి

○మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ ○సింగిల్ విండో చైర్మన్ ఈడుదుల మస్తాన్ బాబు యాదవ్

**చౌటుప్పల్ అక్టోబర్ 11(జనంసాక్షి)**

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో గొర్రెల, మేకల పెంపకందారుల సౌకర్యార్థం రూ. 50 లక్షల మున్సిపల్ నిధులతో వలిగొండ రోడ్డులోని శివాలయం పక్కన నూతనంగా నిర్మించిన గొర్రెల మార్కెట్ యార్డ్ (సంత)ను మున్సిపల్ చైర్మన్ మొగుదల పావని రమేష్ గౌడ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. గతంలో చౌటుప్పల్‌లో సాగుతున్న గొర్రెల సంతలో సరైన కనీస వసతులు లేక పెంపకందారులు, వ్యాపారులు అనేక ఇబ్బందులు పడేవారన్నారు. వారి సమస్యలను దృష్టిలో ఉంచుకొని, ఆధునిక వసతులతో ఈ నూతన మార్కెట్ యార్డ్‌ను నిర్మించినట్లు తెలిపారు. నియోజకవర్గం లోని గొర్రెల, మేకల పెంపకం దారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ ఈడుదుల మస్తాన్ బాబు యాదవ్ మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో గొర్రెలు, మేకల క్రయవిక్రయాలు జరిపే వినియోగదారులకు, వ్యాపారులకు ఈ మార్కెట్ యార్డ్ ఎంతో ప్రయోజనకరంగా మారుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్



కౌన్సిలర్లు పాక చిరంజీవి, బత్తుల జయమ్మ దాస్, ఉమ్మడి నల్గొండ జిల్లా గొర్రెల మేకల పెంపకందారుల సహకార యూనియన్ డైరెక్టర్ బండారు నరసింహ, జిఎంపిఎస్ చౌటుప్పల్ మండల అధ్యక్షులు భీమనగొని బాలరాజు, మండల కార్యదర్శి కొండే శ్రీశైలం పాల్గొన్నారు. వీరితో పాటు మున్సిపల్ కన్వీనర్ గుణమోని ఐలయ్య, జిల్లా ఉపాధ్యక్షులు నారీ వెంకటేశం, నాయకులు గజ్జి పాండు, జనిగల యాదయ్య, బద్దుల వెంకటేశం, గడగోటి జంగయ్య, జెనిగల శ్రీశైలం, గోపనబోయిన జంగయ్య, ఈడుదుల హరి ప్రసాద్, ఎర్రగోని ఐలయ్య, అరిగే కిష్టయ్య, బాలమ్ శంకరయ్య, యాదవ సంఘం మండల అధ్యక్షులు చినుకని మల్లేశం యాదవ్, ఎర్రసాని విజయ్ కుమార్, నల్ల పర్వతాలు యాదవ్, గంగన్నబోయిన వెంకటేష్ యాదవ్, చినుకుని యువరాజ్ తదితర ముఖ్య నాయకులు, పెంపకందారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవి శరన్నవరాత్రులకు ముస్తాబైన మందిరాలు

**మూడులక్షల విలువైన దుర్గామాత పంచలోహ విగ్రహం వితరణ**



**కామేపల్లి,అక్టోబర్ 11(జనంసాక్షి):**
ఈనెల 11 నుండి 20 తేది వరకు జరిగే శరన్నవరాత్రి ఉత్సవాలకు మండలంలోని వివిధ గ్రామాలలో మందిరాలు ముస్తాబయ్యాయి. కామేపల్లి లో శ్రీ గురు హరిహర క్షేత్రంలో ఖమ్మం పట్టణానికి చెందిన ఉడతనేని వాణి రామారావు కుమారుడైన ఎన్నారై ప్రసన్న కుమార్ శ్రావణి లు సుమారు మూడు లక్షల రూపాయలు విలువైన పంచలోహ దుర్గామాత విగ్రహాన్ని శనివారం అందజేశారు. అదేవిధంగా ఎంపీ సెంటర్లో దుర్గామాత ఏర్పాటు చేసి అంగరంగ వైభవంగా మందిరాన్ని అలంకరించారు. అదే విధంగా రామకృష్ణాపురం తదితర గ్రామాలలో దేవి విగ్రహాలను ఏర్పాటు చేసి తొమ్మిది రోజులు పాటు ఉత్సవాలు నిర్వహించేందుకు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేశారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు చేయించుకోవాలి : మంకెనరమేష్



**చింతకాని , అక్టోబర్ 11 (జనంసాక్షి)**
చింతకాని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను పార్టీ కార్యకర్తలు యజ్ఞంలా చేపట్టి, అర్హులైన ప్రతి పట్టభద్రుడి పేరును ఓటరు జాబితాలో నమోదు చేయించాలని బిఆర్ఎస్ నాయకులు కోరారు. ఆదివారం చింతకాని మండలం లోని బస్వాపురం, రామకృష్ణాపురం, గాంధీనగర్, బొప్పారం గ్రామాల్లో ముఖ్య కార్యకర్తల సమావేశాలు నిర్వహించి, పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంకెన రమేష్ మాట్లాడుతూ, గ్రామాల్లో అర్హులైన పట్టభద్రులకు అవగాహన కల్పించి, ఫారం-18 ద్వారా ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు బొడ్డు వెంకట రామారావు, గురజాల హనుమంతరావు, గడ్డం శ్రీనివాసరావు, పిన్నెల్లి శ్రీనివాసరావు, కన్యబోయిన కుటుంబరావు, బొప్పారం సర్పంచ్ షేక్ రమాతుల్లా, మాజీ సర్పంచ్ షేక్ శిలారు, కాలింగ్ డేవిడ్, తునిఖీపాటి పూర్ణయ్య, ఎస్కే జాహిద్, గాదె మోహన్‌రావు, శెట్టి సురేష్, పలనీడి కొండలు, చిన్న కేసు లింగయ్యతో పాటు ఆయా గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.




# ఎన్నికల ప్రధాన అధికారి రాజీనామా చేయాలి

- **ఎస్ఐఆర్ ప్రక్రియను రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్**
- **సారపాక సెంటర్ నుంచి ప్రగతి స్కూల్ వరకు భారీ ర్యాలీ**

**బూర్గంపహాడ్ అక్టోబర్ 11 (జనంసాక్షి)**
కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్రి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఆదివారం సారపాక సెంటర్ నుంచి ప్రగతి స్కూల్ వరకు సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.
ఈ సందర్భంగా బుర్రి ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం ఓట్ల తొలగింపునకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఎస్ఐఆర్ పేరుతో 13 కోట్ల మంది ఓట్లను తొలగించారని విమర్శించారు. ఎన్నికల వ్యవస్థలో పారదర్శకతను కాపాడేందుకు ఎన్నికల ప్రధాన అధికారి రాజీనామా చేయాలని, ఎస్ఐఆర్ ప్రక్రియను రద్దు చేయాలని కోరారు. ఢిల్లీలో అఖిలపక్షం ఆధ్వర్యంలో జరుగుతున్న ఆందోళనలపై పారామిలటరీ బలగాలతో దాడులు చేయడం, నాయకులను అరెస్టు చేయడాన్ని ప్రజలందరూ ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ ఉద్యమం దేశవ్యాప్తంగా విస్తరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కమిటీ సభ్యుడు మచ్చ వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు అన్నవరపు కనకయ్య, కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు వినోద, బత్తుల వెంకటేశ్వర్లు, మర్మం చంద్రయ్య, నిమ్మల వెంకన్న, సహాయ కార్యదర్శులు ముదిగొండ రాంబాబు, ఆలేటి కిరణ్, గడ్డం స్వామి, బందెల చంటి, యాసా నరేష్, జిల్లా కమిటీ సభ్యులు, మహిళా సంఘం, సీఐటీయూ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్త బస్టాండ్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

**మార్చురీకి తరలించిన 'అన్నం ఫౌండేషన్'**



**ఖమ్మం, (జనంసాక్షి)**
ఖమ్మం టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న బజార్‌లోని ఓ నిర్మానుష్య ప్రాంతంలోని పాడుబడ్డ గదిలో గుర్తుతెలియని మతిస్థిమితం లేని యాచకుడు (సుమారు 45) మృతిచెందాడు. శరీరంపై ఎలాంటి గాయాలు లేవని, ఒంటిపై దుస్తులు లేని స్థితిలో మృతదేహం పురుగులు పట్టి ఉన్నట్లు గుర్తించారు. మృతుడు చామనచాయ రంగులో ఉండగా, కుడిచేతి చూపుడు వేలికి తెల్లటి ఉంగరం ఉంది. అతని వద్ద ఎలాంటి గుర్తింపు ఆధారాలు లభించలేదు. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని తరలించేందుకు అన్నం ఫౌండేషన్‌కు సమాచారం అందించగా, ఫౌండేషన్ చైర్మన్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఈసీ మెంబర్ అన్నం శ్రీనివాసరావు వెంటనే సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకున్నారు. పోలీసుల సమక్షంలో మృతదేహాన్ని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి మార్చురీకి తరలించి భద్రపరిచారు. ఈ కార్యక్రమంలో టూటౌన్ పోలీసులు, ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భద్రాచలంలో నవంబర్ 14 నుంచి నెహ్రూ కప్ క్రికెట్ సమరం!

**- విజేతకు రూ.60 వేలు.. రన్నరప్‌కు రూ.40 వేల నగదు బహుమతి**

**భద్రాచలం అక్టోబర్ 11 (జనంసాక్షి)**
భద్రాచలం క్రీడాభిమానులు ఎంతగానో ఎదురుచూసే ప్రతిష్టాత్మక నెహ్రూ కప్ అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీలకు రంగం సిద్ధమవుతోంది. భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నవంబర్ 14 నుంచి 22వ తేదీ వరకు పోటీలు నిర్వహించనున్నట్లు టోర్నమెంట్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి, వాతడి దుర్గా అశోక్ తెలిపారు. ఆదివారం నిర్వహించిన సమావేశంలో టోర్నమెంట్ షెడ్యూల్‌ను వెల్లడించారు. 1994లో ప్రారంభమైన ఈ క్రికెట్ పోటీలు ఈ ఏడాదితో 30వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నాయని పేర్కొన్నారు. విజేత జట్టుకు రూ.60 వేల నగదు బహుమతి, రన్నరప్ జట్టుకు రూ.40 వేల నగదుతో పాటు ట్రోఫీలు, వ్యక్తిగత ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. పోటీల్లో పాల్గొనాలనుకునే జట్లు అక్టోబర్ 31వ తేదీలోగా తమ ఎంట్రీలను కన్వీనర్ ఎస్.కే. సలీంకు అందజేయాలని సూచించారు. వివరాలకు 9440101108 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. టోర్నమెంట్ గౌరవ చైర్మన్‌గా పాకాల దుర్గాప్రసాద్, గౌరవ అధ్యక్షుడిగా ఎస్.కే. అజీమ్, గౌరవ సలహాదారులుగా ఉడతా రమేష్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా అట్లూరి శ్రీధర్, కన్వీనర్‌గా ఎస్.కే. సలీం, కార్యదర్శిగా ఎం. నాగార్జున, కోశాధికారిగా కుంచాల సదానందం (సిద్ధు) వ్యవహరించనున్నారు. ఉపాధ్యక్షులుగా గుమ్ములూరి శ్రీనివాసరావు, బాలమురళీకృష్ణ, సహాయ కార్యదర్శులుగా పూనెం ప్రదీప్ కుమార్, ఆనంద్ పాల్, కుప్పాల తేజ బాధ్యతలు నిర్వహించనున్నారు.



## దుర్గమ్మ సన్నిధిలో బీఆర్ఎస్ నాయకుల ప్రత్యేక పూజలు

**ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి : భూక్యా అశోక్**

**ఖమ్మం, (జనంసాక్షి) :**
ఖమ్మం నగరంలోని 8వ డివిజన్ పరిధిలోని ఎల్.బి. నగర్, బాలపేట ప్రాంతాల్లో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి. శనివారం నాటి వేడుకల్లో భాగంగా ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అజ్మీరా వెంకన్న, స్థానిక బీఆర్ఎస్ నాయకులు భూక్యా అశోక్ అమ్మవారి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థప్రసాదాలు స్వీకరించి, అమ్మవారికి ప్రత్యేక హారతులు సమర్పించారు. ఈ సందర్భంగా భూక్యా అశోక్ మాట్లాడుతూ, దుర్గమ్మ తల్లి కరుణాకటాక్షాలతో డివిజన్ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాలను ప్రతి ఒక్కరూ భక్తిభావంతో, ఐకమత్యంతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం సిరిసంపదలతో తులతూగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. పూజా కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు, బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, యువకులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లేబర్ సెల్ మండల కన్వీనర్ గా కూనూరు సుధాకర్ గౌడ్



**రామన్నపేట, అక్టోబర్ 11 (జనంసాక్షి):**
భారతీయ జనతా పార్టీరాష్ట్ర కన్వీనర్ అంది శ్రీనివాస్ జి ఆదేశానుసారం నల్లగొండలో బిజెపి లేబర్ సెల్ (కార్మిక విభాగం) జిల్లా కన్వీనర్ ఐతరాజు సిద్దు కో కన్వీనర్ అనుమోజు రామాచారి ఆధ్వర్యంలో ఆదివారం రామన్నపేట పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు కూనూరు సుధాకర్ గౌడ్ ను లేబర్ సెల్ (కార్మిక విభాగం) మండల కన్వీనర్ గా, దుబ్బాక గ్రామానికి చెందిన కాందూరి నరేష్ ను లేబర్ సెల్ (కార్మిక విభాగం) మండల కో కన్వీనర్ గా నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి మాకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ మండల కార్మిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ వారి సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. నా నియామకానికి సహకరించిన రాష్ట్ర కన్వీనర్ అంది శ్రీనివాస్ జి, జిల్లా కన్వీనర్ ఐతరాజు సిద్దు జిల్లా కన్వీనర్ అనుముజు రామాచారి లకు కృతజ్ఞతలు తెలిపారు.

# రేషన్ డీలర్ల జిల్లా అధ్యక్షుడిగా బానోత్ వెంకన్న ఏకగ్రీవం



**ఖమ్మం రూరల్,అక్టోబర్ 11(జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర చౌకధరల దుకాణాల డీలర్ల సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా ఎదులాపురం మున్సిపాలిటీ పెద్దతండాకు చెందిన బానోత్ వెంకన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆల్ ఇండియా రేషన్ డీలర్ల ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు కాచం కృష్ణమూర్తి నాయకత్వంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆల్ ఇండియా రేషన్ డీలర్ల ఆర్గనైజింగ్ సెక్రటరీ సోను భాయ్ బానోత్ వెంకన్న పేరును ప్రతిపాదించగా, పది జిల్లాల అధ్యక్షులు తీర్మానించి ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు గిరిజారావు పాల్గొన్నారు.

# బోడు పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ చేసిన డీఎస్పీ వెంకన్న బాబు

## సిబ్బందికి కీలక ఆదేశాలు





**టేకులపల్లి, అక్టోబర్ 11(జనంసాక్షి):** ఇల్లందు సబ్ డివిజన్ పరిధిలోని బోడు పోలీస్ స్టేషన్‌ను ఇల్లందు డిఎస్పి యు.వెంకన్నబాబు ఆదివారం సందర్శించి వార్షిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులు,స్టేషన్ పరిసరా లు, భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది విధుల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు. తెలంగాణ స్పెషల్ పోలీస్ సిబ్బంది విధులు, గార్డ్ నిర్వహణను తనిఖీ చేయడంతో పాటు పోలీస్ సిబ్బంది కిట్‌లను పరిశీలించి, సిబ్బందితో పరేడ్ నిర్వహించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడిన డీఎస్పీ ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడంతో పాటు నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించా లని సూచించారు.ఈ సందర్భంగా డీఎస్పీ సిబ్బందికి కొన్ని ముఖ్య సూచనలు చేశారు.సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి: పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని, సైబర్ నేరాల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**గంజాయి, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం:**

గంజాయి అక్రమ రవాణా,విక్రయాలు,ఇతర మాదక ద్రవ్యాల కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, విశ్వసనీయ సమాచారం సేకరించి, నేరా లకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**అసాంఘిక శక్తులపై కఠిన వైఖరి:**

శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు, అల్లరి మూకలు, రౌడీ షీటర్లు, ఇతర అసాంఘిక శక్తుల కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.

**బాధితుల పట్ల స్నేహపూర్వక వైఖరి:**

పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను ఓపికగా వినాలని, వారితో గౌరవప్రదంగా, స్నేహ పూర్వకంగా వ్యవహరించాలని, ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా స్పందించి చట్టబద్ధమైన పరిష్కారం కోసం కృషి చేయాలని తెలిపారు.

**5ఎస్ విధానం తప్పనిసరిగా పాటించాలి:**

పోలీస్ స్టేషన్‌లో పరిశుభ్రత, క్రమబద్ధత, రికార్డులు, సామగ్రి నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని, 5ఎస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ స్టేషన్‌ను ఎల్లప్పుడూ శుభ్రంగా, క్రమబద్ధంగా ఉంచాలని సూచించారు.

**కిట్ తనిఖీ, పరేడ్‌తో అప్రమత్తత:**

పోలీస్ సిబ్బంది తమ కిట్‌లను ఎల్లప్పుడూ సిద్ధంగా, సక్రమంగా ఉంచుకోవాలని, పరేడ్ ద్వారా శారీరక దృఢత్వం, సమన్వయం, విధి నిర్వహణలో అప్రమత్తతను పెంపొందించుకోవాలనిసూచించారు.

**స్వీయ క్రమశిక్షణే పోలీస్ శాఖకు పునాది:**

ప్రతి సిబ్బంది వ్యక్తిగత క్రమశిక్షణ, సమయపాలన, విధి నిబద్ధత, బాధ్యతాయుత ప్రవర్తనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టు కునేలా వృత్తిపరమైన నైపుణ్యంతో విధులు నిర్వ హించాలని డీఎస్పీ స్పష్టం చేశారు.ప్రజల రక్షణ, నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలన, సైబర్ నేరాల నివారణ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని డీఎస్పీ యు. వెంకన్న బాబు ఆదేశించారు. టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ తో పాటు బోడు, టేకులపల్లి, ఆళ్లపల్లి సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది ఉన్నారు.



# గిరిజన దర్బార్, ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరుకావాలి

### ఐటీడీఏ పీఓ బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట

**భద్రాచలం అక్టోబరు 11 (జనంసాక్షి)**

భద్రాచలం ఐటీడీఏ, సబ్ కలెక్టర్ కార్యాలయాల్లో సోమవారం నిర్వహించనున్న గిరిజన దర్బార్, ప్రజావాణి కార్యక్రమాలకు అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు, డివిజన్ స్థాయి అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట తెలిపారు. ఈ మేరకు ఆదివారం వారు సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు. గిరిజనులు, ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను అందజేయాలని సూచించారు. ప్రజల నుంచి స్వీకరించే ఫిర్యాదులను సంబంధిత అధికారులు పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈకార్యక్రమం ఉదయం 10.30 గంటలకు ప్రారంభమవుతుందని, సంబంధిత ఐటీడీఏ యూనిట్ అధికారులు, డివిజన్ అధికారులు తప్పనిసరిగా భద్రాచలం ఐటీడీఏ, సబ్ కలెక్టర్ కార్యాలయాల్లోని సమావేశ మందిరాలకు సకాలంలో హాజరుకావాలని పీఓ బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట స్పష్టం చేశారు.



# కల్లూరులో మండలంలో ఘనంగా శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

### అమ్మవారికి తొమ్మిది రోజుల అలంకరణ కోసం చీరలు

### బహుకరించిన కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్ కుమార్

**కల్లూరు అక్టోబర్ 11(జనంసాక్షి)**

దసరా పర్వదిన వేడుకల్లో భాగంగా శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉత్సవాల నిర్వా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా ప్రారంభమైనవి. మండలంలోని ప్రజలు దేవాలయాలు వివిధ ప్రాంతాలలో అత్యంత సుందరంగా అలంకరించిన మండపాలలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. కల్లూరు పట్టణ పరిధిలోని పుల్లయ్య బంజర రోడ్డు, మధిర రోడ్డు, లక్కినేని వారి వీధి, తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని లక్కినేని వారి వీధిలో తొమ్మిది రోజుల పాటు జరిగే దసరా నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా అమ్మవారి అలంకరణ కోసం కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు "కాటేపల్లి కిరణ్ కుమార్ చంద్రకళ " దంపతులు తొమ్మిది రోజులకు సరిపడా తొమ్మిది ప్రత్యేక చీరలను బహుకరించి తన భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలోకల్లూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, కల్లూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆలకుంట నరసింహారావు 15వ వార్డు కౌన్సిలర్ యాసా నాగమణి శ్రీకాంత్, వలసాల ప్రసాద్, గార్లపాటి శ్రీహరి, మహిళ భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.



# కామేపల్లిలో అంగరంగ వైభవంగా

# దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

### బాలా త్రిపుర సుందరి దేవి రూపంలో అమ్మవారి దర్శనం



**కామేపల్లి, అక్టోబర్ 11 (జనంసాక్షి):** మండల కేంద్రం కామేపల్లిలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధ లతో అంగరంగ వైభవంగా ప్రారంభమ య్యాయయి. కామేపల్లిలోని శ్రీహరిహర గురు మందిరంలోఎంపీ సెంటర్‌లోని రామకృష్ణాపురం సువర్చలాచయిత ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించి ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం నవరాత్రుల మొదటి రోజైన ఆదివారం అమ్మవారిని బాలా త్రిపుర సుందరి దేవి రూపంలో అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకు మార్చనలు, హోమాలు నిర్వహించారు. అవధానులు శరన్నవరాత్రి ఉత్సవాల విశిష్టతను వివరిస్తుండగా, భక్తులు అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణాలను మార్మోగించారు.అమ్మవారి దర్శనం కోసం.వివిధ గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.దీంతో రెండు ప్రాంతాల్లోనూ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో భక్తమండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ,మహంకాళి రామనర్సయ్య, దమ్మాలపాటి శివాజీ, నాగభూషణరావు, హనుమంతరావు, కేశగాని నాగయ్య, కర్లపాటి రాజేంద్రప్రసాద్,గాదె సత్యనారాయణ, డాక్టర్ పూజల శివకృష్ణ,సతీష్, కోటగిరి రాము, మనోజ్ కుమార్, రవికుమార్,స్వర్ణ కుమార్,రాజేష్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలి

### ఆలయ చైర్మన్ ఏళ్ల నాగమణి బుచ్చిరెడ్డి

### సిరిపురంలో బాల త్రిపురసుందరీ దేవికి ప్రత్యేక పూజలు



**రామన్నపేట, అక్టోబర్ 11 (జనంసాక్షి):** రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో దసరా శరన్నవరాత్రుల మొదటిరోజు బాల త్రిపురసుందరీ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 7 గంటలకు గణపతి పూజ, నవగ్రహ పూజ, స్వామి వారి అభిషేకం, హోమం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఏళ్ల నాగమణి బుచ్చిరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, పాడి,పంటలు బాగుండాలని వేడుకున్నట్లు ఆలయ చైర్మన్ ఏళ్ల నాగమణి బుచ్చిరెడ్డి తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పార్వతీ పరమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ రాపోలు రమేష్ సిరిపురం చేనేత సహకార సంఘం అధ్యక్షులు రాపోలు షణ్ముఖం ప్రధాన అర్చకులు జెల్లా అంజయ్య అర్చకులు గోపాలచార్యులు అప్పం రాములు శాస్త్రి, చెన్నోజు సత్యనారాయణ, సింగం వినయ్ కుమార్, జెల్ల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీఐ సట్ల రాజుకు శ్రీ సీతారామ చాంబర్

# ఆఫ్ కామర్స్ ఘన సత్కారం

### ప్రధాన కార్యదర్శి చారుగుళ్ల శ్రీనివాస్



**భద్రాచలం అక్టోబర్ 11 (జనంసాక్షి)**

భద్రాచలం పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు వ్యాపార వర్గాల సహకారం అందిస్తామని శ్రీ సీతారామ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు తెలిపారు. భద్రాచలం నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సట్ల రాజును ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి చారుగుళ్ల శ్రీనివాస్, కోశాధికారి బచ్చు శ్రీనివాస్ తదితరులు సీఐకి శుభాకాంక్షలు తెలిపారు. భద్రాచలం పుణ్యక్షేత్రానికి నిత్యం వచ్చే భక్తులు, స్థానిక ప్రజలు, వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాంతిభద్రతలను పటిష్టంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. నేర నియంత్రణలో పోలీసుల కృషికి వ్యాపార వర్గాల నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. పోలీసు శాఖకు, వ్యాపార వర్గాలకు మధ్య సత్సంబంధాలను కొనసాగిస్తూ పట్టణ ప్రశాంతతకు కృషి చేస్తామని చాంబర్ ప్రతినిధులు పేర్కొన్నారు.

# ఘనంగామాజీ ఎమ్మెల్యే గుండెబోయిన రామూర్తి యాదవ్ వర్ధంతి వేడుకలు

**హాలియా అక్టోబర్ 11 జనంసాక్షి**




బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి బడుగు వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించి, పీడిత వర్గాల అభివృద్ధికై జీవితాంతం పోరాడిన మాజీ ఎమ్మెల్యే, దివంగత నేత గుండెబోయిన రామూర్తి యాదవ్ అని మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగు లింగయ్య యాదవ్ అన్నారు ఆదివారం నాడు నిడమనూరు మండలంవేంపాడ్ స్టేజ్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు, అభిమానులు, వివిధ హోదాల్లోని నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ, ఆనాటి నాయకత్వంతో 170 కోట్ల రూపాయల బడ్జెట్‌తో వరద కాలువను తీసుకురావడం ద్వారా ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసి, రైతాంగ హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. రామూర్తి యాదవ్ బహుజనుల పక్షపాతిగా, సమాజంలోని అంతిమ వర్గాల అభ్యున్నతికి అంకితమైన నాయకుడిగా సేవలందించారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దివంగత నేత కుమారులు గుండెబోయిన కోటేష్ యాదవ్, నగేష్ యాదవ్; అల్లుళ్లు కట్టెబోయిన గురవయ్య యాదవ్, రావుల శ్రీనివాస్ యాదవ్, రావుల రాంబాబు యాదవ్, కట్టెబోయిన చంద్రశేఖర్; కుమార్తెలు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అలాగే మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎకె ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కట్టెబోయిన సైదులు, చల్మారెడ్డిగూడెం సర్పంచ్ జానపాటి సైదులు యాదవ్, వేంపాడ్ సర్పంచ్, బీసీ సంఘం నాయకులు గంగుల అంజి యాదవ్, మన్నెం కోటి, రావుల రాము యాదవ్, గంగుల లింగస్వామి యాదవ్, శేఖర్ గౌడ్ తదితర నాయకులు, అభిమానులు పాల్గొని దివంగత నేతకు నివాళులు అర్పించారు.

# కొండమల్లేపల్లిలో నేడు జల్సాయే సీరతున్నబి

## ○ముస్లిం సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

## ○మొహమ్మద్ నజీరుద్దీన్ మౌలానా ఖాస్మి



**కొండమల్లేపల్లి, అక్టోబర్ 11 (జనంసాక్షి):** జల్సాయే సీరతున్నబి ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి పవిత్ర జీవిత చరిత్ర వారి బోధనలు సమాజానికి వారు అందించిన సందేశాలను స్మరించుకుంటూ ముహమ్మద్ ప్రవక్త కొనియాడుతూ నిర్వహించే ఒక పవిత్రమైన కార్యక్రమంగా నిర్వహించే ఒక ఆధ్యాత్మిక సభ. ఈ సభలో ఇస్లామిక్ పండితులు, ఉలేమాలు ప్రవక్త ముహమ్మద్ జననం, సమస్త సమాజానికి ముహమ్మద్ ప్రవక్త గారు చేసిన త్యాగాలను వివరిస్తారు. ముహమ్మద్ ప్రవక్త సమాజానికి అందించిన శాంతి, కరుణ, సోదరభావం, పేదలను ఆదుకోవడం, మహిళలకు గౌరవం ఇవ్వడం వంటి ఉన్నతమైన బోధనలను ప్రజల్లోకి తీసుకెళ్తారు. మానవాళికి ఒక ఆదర్శవంతమైన మార్గదర్శి గా ప్రవక్త ఎలా జీవించారో వివరించి, ముస్లింలు తమ దైనందిన జీవితంలో ఆ సూత్రాలను ఎలా పాటించాలో తెలియజేస్తారు. ఈ సభలలో ప్రవక్త గారిని కీర్తిస్తూ నాత్-ఎ-షరీఫ్ పద్యాలు లేదా ప్రశంస గీతాలు భావగర్భితంగా ఆలపిస్తారు. కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని జనప్రియ గార్డెన్ లో నేడు జమీయతుల్ ఉలేమా ఆధ్వర్యంలో నిర్వహించే జల్సా యే సీరతున్నబి కార్యక్రమంలో ముస్లిం సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొని సీరతున్నబి జల్సాను విజయవంతం చేయాలని జమీయతే ఉలేమా హింద్ మండల అధ్యక్షుడు మొహమ్మద్ నజీరుద్దీన్ మౌలానా ఖాస్మి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జల్సాయే సీరత్ ఉన్నబిలో హజ్రత్ మౌలానా సయ్యద్ షా ఎహ్సానుద్దీన్ సాహెబ్ మద్‌జిల్లుహుల్ ఆలీ అధ్యక్షులు జమీయతుల్ ఉలెమా తెలంగాణ, నాజిమ్ దారుల్ ఉలూమ్ నల్గొండ, ముఖ్య అతిథులుగా హజ్రత్ ముఫ్తీ సయ్యద్ అమ్జద్ అలీ సాహెబ్ ఖాస్మి దామత్ బరకాతుహుమ్ ఖతీబ్ ఈద్గా దేవరకొండ, హజ్రత్ ముఫ్తీ అహ్మదుల్లా నిసార్ సాహెబ్ ఖాస్మి మద్‌జిల్లుహుల్ ఆలీ ఖలీఫా వ మజాజ్ హజ్రత్ మౌలానా పీర్ జుల్ఫికార్ సాహబ్ నూరల్లాహు మర్ఖదహు నాజిమ్ దారుల్ ఉలూమ్ రషీదియా హైదరాబాద్, అల్‌హాజ్ గౌస్ మొహియుద్దీన్ సాహెబ్ అధ్యక్షులు జమీయతుల్ ఉలమా చింతపల్లి ముఖ్య అతిథుల సమక్షంలో జల్సా కార్యక్రమం నేడు సోమవారం ఉదయం 8 గంటల నుండి జోహార్ నమాజ్ వరకు జల్సా నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళలకు పరదా కోసం ప్రత్యేకమైన పూర్తి ఏర్పాట్లు ఉన్నాయన్నారు.

# జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి



**సూర్యాపేట (జనంసాక్షి):** నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ లో అర్బన్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో ఎల్ఎన్ సోర్సింగ్ పార్టర్నర్ సౌజన్యంతో ఫాక్స్ కాన్ కంపెనీ వారు జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ పాక్స్ కాన్ కంపెనీ ఆధ్వర్యంలో హైదరాబాద్ సమీపంలో ఇయర్ బడ్స్ తయారీ రంగంలో ఉద్యోగాల ఖాళీలు ఉన్నాయని, ఈ ఉద్యోగాలతో సూర్యాపేట యువత ఉపాధి పొందాలని అన్నారు. సూర్యాపేట యువత కోసం జాబ్ మేళా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. యువత తామనుకున్న లక్ష్యాలను చేరుకొని ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. పాక్స్ కాన్ కంపెనీ హెచ్ఆర్ హెడ్ నిక్ మాట్లాడుతూ తాము రాబోయే మూడు సంవత్సరాలలో వేల మంది యువతకు ఉద్యోగాలు కల్పించడానికి సిద్దంగా ఉన్నామని తెలిపారు. తమ వద్ద ఉద్యోగంలో చేరిన వారికి హాస్టల్ వసతి, భోజనం సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లు చెప్పారు. టాలెంట్ ఉన్న యువతకు తాము శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇస్తామని తెలిపారు. త్వరలోనే సూర్యాపేటలో మరొకసారి జాబ్ మేళా నిర్వహిస్తామని చెప్పారు. అనంతరం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుధా బ్యాంక్ ఎండీ పెద్దిరెడ్డి గణేష్, పాక్స్ కాన్ హెచ్ఆర్ మేనేజర్ వీరా, మహేష్, కౌశిక్, అర్బన్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ విక్రమ్, ఎండి బండి సురేందర్ నాయుడు, ఎల్ఎన్ గ్రూప్ కౌశిక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## 39 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై ఆత్మీయ కలయిక



**రామన్నపేట, అక్టోబర్ 11 (జనంసాక్షి):** రామన్నపేట మండలంలోని ఇంద్రపాలనగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1986 - 87 సంవత్సరపు పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఏర్పాటు చేశారు. సుమారు నాలుగు దశాబ్దాల క్రితం ఒకే బెంచీపై కూర్చుని చదువుకున్న సహచరులు.. మళ్లీ ఒకే వేదికపై కలుసుకొని భావోద్వేగానికి గురయ్యారు. వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు సుదీర్ఘ విరామం తర్వాత ఒకరినొకరు కలుసుకొని తొలుత ఒకరినొకరు పలకరించుకొని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత జీవన స్థితిగతులను, కష్టసుఖాలు, కుటుంబ విషయాలు, ఉద్యోగ, వ్యాపార విషయాలను ఒకరితో ఒకరు పంచుకుంటూ ఆనందంగా గడిపారు.

**నాటి గురువులకు ఆత్మీయ సత్కారం..**

40 సంవత్సరాల క్రితం తమకు అక్షరాలు నేర్పి, జీవితంలో ఉన్నత స్థాయికి చేర్చిన గురువులను మర్చిపోకుండా ఈ సందర్భంగా శాలువాతో పూలమాలలతో ఘనంగా ఆత్మీయ సత్కారాన్ని నిర్వహించారు. జ్ఞాపికలను అందజేసి పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి, తోటి పూర్వ విద్యార్థుల సంక్షేమానికి చేయాల్సిన కార్యక్రమాలపై చర్చించినట్లు, ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు తరచూ నిర్వహించుకోవాలని తీర్మానించినట్లు ఈ సందర్భంగా ఈ సమ్మేళనానికి హాజరైన పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు లింగస్వామి, మల్లం వెంకటేష్, జి నరేందర్, ఎస్ నాగభూషణాచారి, ఎస్ మల్లేష్, ఎస్ రమేష్, బి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

**కొండమల్లేపల్లి, జనంసాక్షి**



కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని సాగరోడ్డులో గల వాసవీమాత ఆలయంలో ఆదివారం పట్టణ ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘాల ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాసవీమాత మొదటి రోజు బాల త్రిపుర సుందరీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. పట్టణానికి చెందిన వ్యాపారి తేరటిపల్లి బుచ్చిరాములు-సుజాత దంపతులు 50 తులాల వెండి చెంబు (కలషం) బహుకరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు కామిశెట్టి పాండరయ్య, నీలా లక్ష్మయ్య, రాచమళ్ల నర్సింహ, పట్టణాధ్యక్షుడు ఊరె జనార్ధన్, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి కొత్త వెంకటేశ్వర్లు, పీఏపల్లి మండలాధ్యక్షుడు విడియాల రామయ్య, తోట నరసింహ, మిరియాల శ్రీనివాస్, నరేంధర్, తిరుపతయ్య, విజయకుమార్, గుమ్మడవెల్లి శివకుమార్, దుండిగళ్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మర్లు ఐక్యంగా ఉంటూ సమస్యలు సాధించుకోవాలి



**జాజిరెడ్డిగూడెం అక్టోబర్ 11 (జనంసాక్షి):** జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో ఆదివారం గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా కోటమర్తి మల్లయ్య, అధ్యక్షుడిగా కోటమర్తి వెంకన్న, ఉపాధ్యక్షులుగా ఆ?రరూరి శ్రీనివాస్, యాగయ్య, ప్రధాన కార్యదర్శిగా ఇరి (ఇస్తారి), కోశాధికారిగా కిష్టయ్యతో పాటు సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోటమర్తి వీరయ్య, రాములు, లింగయ్య, నవీన్, ఏకస్వామి, శ్రీకాంత్, నారాయణ కుమ్మర్లు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల సన్నద్ధత సమావేశానికి మాజీ జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత

బూర్గంపహాడ్ అక్టోబర్ 11 (జనంసాక్షి)

మణుగూరు మండలంలోని హనుమాన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన పినపాక నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి బూర్గంపహాడ్ మండల మాజీ జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత హాజరయ్యారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నద్ధత, ఓటరు నమోదు ప్రక్రియ, పార్టీ సంస్థాగత బలోపేతంపై ఈ సమావేశంలో చర్చించారు. మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, మాజీ గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి తదితరులు సమావేశంలో పాల్గొని ఎన్నికల కార్యాచరణపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కామిరెడ్డి శ్రీలతతో పాటు బీఆర్ఎస్ నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## దసరా వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

○ పిల్లల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

○ ఎస్సై మేడ ప్రసాద్



బూర్గంపహాడ్ అక్టోబర్ 11 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- దసరా పండుగ, సెలవుల నేపథ్యంలో ప్రజలు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని బూర్గంపహాడ్ ఎస్సై మేడ ప్రసాద్ సూచించారు. పండుగను ప్రశాంత వాతావరణంలో, సోదరభావంతో జరుపుకోవాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణించేవారు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. గ్రామాల్లో గొడవలు, ఘర్షణలకు తావివ్వకూడదని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఇళ్లకు తాళాలు వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు విలువైన వస్తువులు, ఇంటి భద్రత విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వార్తలు, రెచ్చగొట్టే పోస్టులు ప్రచారం చేయవద్దని పేర్కొన్నారు. బతుకమ్మలను గోదావరి, వాగుల్లో నిమజ్జనం చేసే సమయంలో చిన్నపిల్లలను నీటి ప్రాంతాలకు దూరంగా ఉంచాలని, వారి భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 112 నంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ దసరా పండుగను సురక్షితంగా జరుపుకోవాలని ఎస్సై మేడ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

## రిటైర్డ్ డ్రైవర్‌కు ఆర్థిక సహాయం

ఖమ్మం, అక్టోబర్ 10 (జనంసాక్షి)

రిటైర్డ్ ప్రభుత్వ డ్రైవర్, సహచర మిత్రుడు , సదానందం సతీమణి నీరజాక్షి దశదినకర్మలకు హాజరై, ప్రభుత్వ డ్రైవర్ల సంఘం తరఫున సంఘీభావాన్ని, తెలియజేసి, ధైర్యం చెప్పి కుటుంబ అవసరాల నిమిత్తం, తాము జమ చేసిన ( 20 వేలు ) ఆర్థిక మొత్తాన్ని మిత్రుడు సదానందం కు ఇచ్చి, సంఘం సహకారం ఎప్పుడూ ఉంటుందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ డ్రైవర్ల కేంద్ర సంఘం కరీంనగర్ సంఘం జిల్లా అధ్యక్షులు ఎం డి ఓ వారిసు నవాబ్, ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు ఎండి అబ్దుల్ హాకీం , మిర్జా గాలిబ్ షేక్ , బి. సతీష్, అనంతరెడ్డి, సర్దార్ మంజిత్ సింగ్ , గంగిపల్లి నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.





## పూర్వ విద్యార్థుల సమ్మేళనం జయప్రదం చేయండి

ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 10 (జనంసాక్షి)

ఈనెల 16న నిర్వహించనున్న యస్ఆర్ ఙబిజీయన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థుల 2వ అపూర్వ సమ్మేళనం ఏర్పాట్లు పూర్తి అయినట్లు కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నల్లమోతు తిరుమలరావు, వి.ఆనంద్ తెలిపారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన కార్యవర్గం సమావేశ తీర్మానాలు, వివరాలు పత్రికలకు తెలియజేశారు. యస్ఆర్అండ్‌బిజీయన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థులు అందరినీ ఈకార్యక్రమానికి ఆహ్వానం పలికారు. సమావేశ ప్రారంభంలో ఇటీవల మరణించిన కళాశాల పూర్వ విద్యార్థులకు సంతాపం తెలియజేస్తూ తీర్మానం ఉంటుదన్నారు. సమావేశంలో వివిధ రంగాల్లో రాణించిన 25మంది పూర్వ విద్యార్థులను ఘనంగా సన్మానం చేయడంతో పాటు, వారి సందేశాలు తింటాయన్నారు. అనంతరం సీనియర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సందేశాలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు. కార్యక్రమంకు ప్రతి పూర్వ విద్యార్థి హాజరై జయప్రదం చేయాలని కోరారు. యస్ఆర్ బిజీయన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం కళాశాల పూర్వ విద్యార్థులకు పిలుపు నిచ్చింది. ఈకార్యవర్గ సమావేశంలో అలేటి.శ్రీనివాస్, ఇస్మాయిల్, యస్.మణిభూషణాచారి, కట్టెకోల చిన నరసయ్య , సుదర్శన్, నాళ్ల బానూచందర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి

○ 22ఏ భూముల వివరాలు బహిర్గతం చేయాలి




బూర్గంపహాడ్ అక్టోబర్ 11 (జనంసాక్షి)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్నాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, జాతీయ కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు విమర్శించారు. వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారానికి సమరశీల ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఆదివారం సారపాకలో నిర్వహించిన జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జిల్లా అధ్యక్షులు అన్నవరపు కనకయ్య జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మచ్చ వెంకటేశ్వర్లు, బుర్రి ప్రసాద్, రేపాకుల శ్రీనివాస్ వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించి పెన్షన్, వైద్య సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. భూమిలేని పేదలకు సాగు భూములు పంపిణీ చేయాలని, ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. పేదల ఆధీనంలో ఉన్న భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ, ఆయా భూముల వివరాలను ప్రభుత్వం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో విఫలమైందని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయకుండా వ్యవసాయ కార్మికులకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. పేదల సంక్షేమం, భూ సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వినోద, బత్తుల వెంకటేశ్వర్లు, నిమ్మల వెంకన్న, మర్మం చంద్రయ్య, ముదిగొండ రాంబాబు, ఆలేటి కిరణ్, యాసా నరేష్, సోలం నాగరత్నం, గడ్డం స్వామి, బండెల చంటి, ఎస్కే అబీద, కోట బాలకృష్ణ, సుగుణ, రావులపాటి కోటేశ్వరరావు, సీఐటీయూ నాయకులు కనకం వెంకటేశ్వర్లు, రాయల వెంకటేశ్వర్లు, ఐద్వా మండల కార్యదర్శి పాపినేని సరోజిని తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీసుల విజ్ఞప్తి - వాహన పార్కింగ్ సూచనలు

ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 11 (జనంసాక్షి)

నేడు తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో అల్లిపురం వద్ద శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానానికి భూమిపూజ మరియు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమం ఉదయం 9:00 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుంది. ఈ కార్యక్రమానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల్లో పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయడం జరిగింది.

పార్కింగ్ 1:

ఖమ్మం పట్టణం నుంచి వచ్చే భక్తులు రోడ్డుకు ఎడమవైపున ఏర్పాటు చేసిన పార్కింగ్ ల్లో తమ వాహనాలను నిలపాలి.

పార్కింగ్ 3 : కొదుమూరు, అల్లిపురం వైప నుంచి వచ్చే వాహనాలకు పార్కింగ్ 3 లో ఏర్పాట్లు చేయడం జరిగింది.

వి.ఐ.పి పార్కింగ్: వీఐపీ వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయబడింది.

రామకృష్ణాపురం వైపు నుంచి వచ్చే వాహనాలు: ఈ మార్గం నుంచి వచ్చే భక్తులు తమ వాహనాలను కేటాయించిన పార్కింగ్ 4 స్థలంలో నిలపాలి. కార్యక్రమానికి విచ్చేసే భక్తులందరూ ట్రాఫిక్ పోలీసుల సూచనలను పాటిస్తూ, తమ వాహనాలను విధిగా కేటాయించిన పార్కింగ్ స్థలాల్లోనే నిలపవలసిందిగా కోరుతున్నాము. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రధాన రహదారులపై వాహనాలను పార్కింగ్ చేయరాదు. రోడ్లపై వాహనాలను నిలపడం వల్ల ఇతర వాహనదారులకు, భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా సహకరించగలరు. భక్తులందరూ ట్రాఫిక్ పోలీసులకు సహకరించి, కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు తమ వంతు బాధ్యతగా ట్రాఫిక్ నిబంధనలను పాటించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

# పూర్వ విద్యార్థుల దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

## డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో తీర్మానం

భద్రాచలం అక్టోబర్ 11 (జనంసాక్షి)



రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలల నుంచి ఇంటర్, డిగ్రీ, విశ్వవిద్యాలయాల వరకు అన్ని విద్యాసంస్థల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాలను అధికారికంగా నిర్వహించాలని భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు తీర్మానించారు. పూర్వ విద్యార్థుల భాగస్వామ్యంతో విద్యాసంస్థల అభివృద్ధికి మరింత తోడ్పాటు అందించవచ్చని వారు అభిప్రాయపడ్డారు. ఆదివారం భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1981?94 బీఏ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఉత్సాహ భరితంగా జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకేచోట చేరి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తాము విద్య నభ్యసించిన కళాశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పూర్వ విద్యార్థుల దినోత్సవాన్ని నిర్వహించి, పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థులను భాగస్వాములను చేయాలని సమావేశంలో సూచించారు. కళాశాల అభివృద్ధిపై సమగ్రంగా చర్చించేందుకు త్వరలోనే పూర్వ విద్యార్థులందరితో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెరిక సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ వైస్ చైర్మన్ బుడగం శ్రీనివాసరావు, ఆంధ్రజ్యోతి ఖమ్మం బ్యూరో ఇన్‌చార్జి నలజాల వెంకటరావు, కుంచాల రమేష్, రామ్‌లాల్, ఎం. పద్మ తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## కోడూరు విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట రైతుల ధర్నా

**జాజిరెడ్డిగూడెం మండల (జనంసాక్షి):**
విద్యుత్ కోతలను ఎత్తివేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని కోరుతూ మండలంలోని కోడూరు విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట కొమ్మాలతో పాటు సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల రైతులు ఆదివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వ్యవసాయానికి సరఫరా అయ్యే విద్యుత్ ట్రిప్ అవుతూ మాటిమాటికి వచ్చి పోతుండటంతో పంటలు ఎండిపోతున్నాయని, ట్రాన్స్‌ఫార్మర్లు, స్టార్టర్లు, మోటర్లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ కోతలను ఎత్తివేసి పంటలను కాపాడాలని రైతులు మండల విద్యుత్ ఏఈ శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు గోసుల శంకర్, శిగ గిరి, రామిడి వెంకటరెడ్డి, సుధాకర్ రెడ్డి, బుర్ర జనార్ధన్, బన్వరి ఉపేందర్, రాజేష్, ఉదయ్, కుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, వెన్నుమల్ల శ్రీను, గుట్టయ్య, దేవాజి, నర్సిరెడ్డి, శంకర్‌రెడ్డి, పిచ్చిరెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, కిష్టయ్య, శ్రీను, జలేందర్, మల్లయ్య, నర్సయ్య, మల్లారెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి

**జాజిరెడ్డిగూడెం మండల (జనంసాక్షి):**



భారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్‌కుమార్ వెంటనే రాజీనామా చేయాలని సామాజిక తెలంగాణ మహాసభ జిల్లా కన్వీనర్ దడిపల్లి వెంకట్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానికంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అర్హులైన అనేకమంది ఓటర్ల ఓట్లు తొలగించడంతో వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. తొలగించిన ఓట్లను తిరిగి ఓటరు జాబితాలో చేర్చాలని కోరారు. సీఈసీ జ్ఞానేష్‌కుమార్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకొని అర్హులైన ఓటర్ల ఓట్లు తొలగించడం దారుణమని పేర్కొన్నారు.

## అహల్యమ్మ దశదిన కర్మ లో సీపీఐ నేతలు

**సంస్థాన్ నారాయణపురం. అక్టోబర్ 11 (జనంసాక్షి):**



సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో దేశిడి అహల్యమ్మ దశదిన కర్మ కు సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు లతో కలిసి అహల్యమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చునగోని గాలయ్య, సీపీఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు కలకొండ సంజీవ, సీపీఐ మండల నాయకులు సుర్వి నరసింహ, సర్పంచ్ ముత్యాల అంజయ్య,పల్లె మల్లారెడ్డి, వీరమల్ల యాదయ్య, ఈద మల్లయ్య, పల్లె గోపాల్ రెడ్డి, పల్లె రాములు, పబ్బు మారయ్య, తదితరులు పాల్గొన్నారు.

### జాజిరెడ్డిగూడెం గ్రామ వాసికి జాతీయ ఉపాధ్యాయ ప్రతిభా అవార్డు

**జాజిరెడ్డిగూడెం మండల (జనంసాక్షి):**




అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించు కొని జాజిరెడ్డిగూడెం గ్రామ వాసి అయిన ఉపాధ్యాయుడు తాడూరి వెంకన్న జాతీయ ప్రతిభా అవార్డుకు ఎంపికై ఆదివారం హైదరాబాదులో శారద ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ ఇటిక్యాల పురుషోత్తం చేతుల మీదుగా టీచర్ ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నారు. ఈయన ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం నాగినేనిపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో తెలుగు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. విద్యారంగంలో ఉపాధ్యాయుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే క్రమంలో ఆయనకు ఈ అవార్డు లభించడం పట్ల జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం గ్రామస్తులు ఎంతో సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో శారద ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ పట్నం కమలామనోహర్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత మారం పవిత్ర, మాధవి తదితరులు పాల్గొన్నారు. విద్యాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## టిఎస్) మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల ప్రధాన కార్యదర్శిగా కంబాలపల్లి రామస్వామి

### మాదిగల హక్కుల సాధనకు కృషి చేయాలి

### టీఎస్ ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు పోతెం సహదేవుడు

**పి.ఏ.పల్లి,అక్టోబర్ 11(జనసాక్షి):**
మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ( టి ఎస్ ఎంఆర్పీఎస్) పి.ఏ.పల్లి మండల ప్రధాన కార్యదర్శిగా కంబాలపల్లి రామస్వామి,చిల్కమర్రి గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఇరిగి లింగయ్య లను నియమించారు.ఈ సందర్భంగా వారికి నియామక పత్రాన్ని అందజేశారు. (టి ఎస్ ) మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు పోతెం సహదేవుడు,దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు ఎర్ర యాదగిరి,పి.ఏ.పల్లి మండల అధ్యక్షుడు దున్న ముత్యాలు,గుడిపల్లి మండల అధ్యక్షుడు ఎర్ర వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఈ నియామకం జరిగింది.ఈ కార్యక్రమంలో బోడ నాగరాజు, కిషన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.మాదిగల హక్కుల సాధన,సామాజిక న్యాయం కోసం సమిష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు.





## తిమ్మాపురంలోని సూర్యక్షేత్రంలో మహా సౌరహోమం. ప్రత్యేక పూజలు

**జాజిరెడ్డిగూడెం మండల (జనంసాక్షి):**
జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురంలోని అఖండజ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రంలో భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఉషా పద్మిని చాయాసమేత సూర్యనారాయణ స్వామిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు జరిపారు. అనంతరం యజ్ఞశాలలో మహాసౌర హోమాన్ని నిర్వహించారు. అలాగే క్షేత్ర ఆవరణలోని కార్యసిద్ధి వీరహనుమాన్, శ్రీరామకోటి స్థూపాలను కూడా భక్తులు దర్శించుకున్నారు. కాగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామి క్షేత్రానికి తరలివచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్నప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకులు కాకులారపు రజితజనార్దనస్వామి, గణపురం నరేష్, అర్చకులు భీంపాండే, అంకితేపాండే, భక్తులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గుండెబోయిన రామూర్తి యాదవ్‌కు ఘన నివాళులు

**హాలియా అక్టోబర్ 11 జనంసాక్షి**
బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి బడుగు వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించి, పీడిత వర్గాల అభివృద్ధికై జీవితాంతం పోరాడిన మాజీ ఎమ్మెల్యే, దివంగత నేత గుండెబోయిన రామూర్తి యాదవ్ అని మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగు లింగయ్య యాదవ్ అన్నారు ఆదివారం నాడు నిడమనూరు మండలం వేంపాడ్ స్టేజ్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు, అభిమానులు, వివిధ హోదాల్లోని నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ, ఆనాటి నాయకత్వంతో 170 కోట్ల రూపాయల బడ్జెట్‌తో వరద కాలువను తీసుకురావడం ద్వారా ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసి, రైతాంగ హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. రామూర్తి యాదవ్ బహుజనుల పక్షపాతిగా, సమాజంలోని అంతిమ వర్గాల అభ్యున్నతికి అంకితమైన నాయకుడిగా సేవలందించారని ఆయన పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో దివం గత నేత కుమారులు గుండెబోయిన కోటేష్ యాదవ్, నగేష్ యాదవ్; అల్లుళ్లు కట్టెబోయిన గురవయ్య యాదవ్, రావుల శ్రీనివాస్ యాదవ్, రావుల రాంబాబు యాదవ్, కట్టెబోయిన చంద్రశేఖర్; కుమార్తెలు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అలాగే మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎకె ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కట్టెబోయిన సైదులు, చల్మారెడ్డిగూడెం సర్పంచ్ జానపాటి సైదులు యాదవ్, వేంపాడ్ సర్పంచ్, బీసీ సంఘం నాయకులు గంగుల అంజి యాదవ్, మన్నెం కోటి, రావుల రాము యాదవ్, గంగుల లింగస్వామి యాదవ్, శేఖర్ గౌడ్ తదితర నాయకులు, అభిమానులు పాల్గొని దివంగత నేతకు నివాళులు అర్పించారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అప్పం సోమరాజంకు ఘన నివాళులు

రామన్నపేట, అక్టోబర్ 11 (జనంసాక్షి):
రామన్నపేట సీనియర్ జర్నలిస్టు వార్తా విలేకరి,మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అప్పం చెన్నకేశ్వర్ తండ్రి సోమరాజం శనివారం రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆదివారం రామన్నపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రామన్నపేట లోని వారి స్వగృహంలో సోమరాజం మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు కనుతాల శశిధర్ రెడ్డి(సాక్షి), గంగుల నరేందర్ రెడ్డి(ఆంధ్రజ్యోతి), గౌరవ అధ్యక్షులు ఎండి తఖియెద్దిన్(నమస్తే తెలంగాణ), క్లబ్ అధ్యక్షులు కుకుడాల మహేందర్ రెడ్డి(ఆంధ్రప్రభ), ప్రధాన కార్యదర్శి లవణం ఉపేందర్(ప్రజా జ్యోతి), ఉపాధ్యక్షులు బోయపల్లి యాదయ్య (విజన్ ఆంధ్ర), మద్దెగల్ల నరసింహ (జనంసాక్షి), కోశాధికారి జినుకల శ్రీనివాస్(తెలంగాణ కేసరి), సహాయ కార్యదర్శి ఎండి అర్షద్ బెగ్(మన తెలంగాణ),ఆర్గనైజర్ మాంద్ర సత్యనారాయణ (ప్రజాతంత్ర), ప్రచార కార్యదర్శి బొడ్డు పరశురాములు(తొవ్వ), కార్యవర్గ సభ్యులు నడిగోటి కృష్ణ(ప్రజాసాక్షి) కైరంకొండ సంతోష్ (మన ప్రగతి)పాల్గొన్నారు.





## బాధిత గొర్రెల కాపరికి మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సాయం

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 11 (జనం సాక్షి):**
మండలంలోని జూలూరు గ్రామ పరిధిలోని అలీనగర్ కు చెందిన బాలమోని కిష్టయ్య యాదవ్‌కు చెందిన సుమారు 350 గొర్రెలు రైలు పట్టాలపై మృతి చెందిన ఘటనపై మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి స్పందించారు. బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, కందాడి భూపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, సిలువేరు బాల నర్సింహా, యాకరి నర్సింగ్ రావు, గుండు మధు తదితరులు పాల్గొన్నారు.

# జీవించడం ఒక కళ.. సుదర్శన క్రియతో సంపూర్ణ ఆరోగ్యం

## ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ పల్లపు బుద్ధుడు



**చిట్యాల, అక్టోబర్ 11( జనంసాక్షి):** ప్రతి ఇంటికి యోగ చేరాలి.. ప్రతి ఒక్కరూ యోగ సాధన చేయాలి.. హర్ ఘర్ ధ్యాన్ కార్యక్రమంతో ప్రజల్లో మానసిక ప్రశాంతత, ఆరోగ్యంపై అవగాహన పెంపొందించాలని ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ పల్లపు బుద్ధుడు పిలుపునిచ్చారు. చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని రైతు వేదిక వద్ద యోగా, మెడిటేషన్ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి గ్రామ సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్, మండల అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య చేతుల మీదుగా కరపత్రాలను విడుదల చేశారు. గ్రామ ప్రజలు, యువకులు, విద్యార్థులకు యోగా ఆసనాలు, ధ్యానంపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పల్లపు బుద్ధుడు మాట్లాడుతూ.. ఆర్ట్ ఆఫ్ లివింగ్ కోర్సు ఒత్తిడిని తగ్గించి, ఆరోగ్యాన్ని, జీవశక్తిని పెంపొందించేందుకు దోహదపడుతుందని వివరించారు. యోగా, ధ్యానం, ఉచ్ఛ్వాస నిశ్వాస సాధనలతో మానసిక ప్రశాంతత పొందవచ్చన్నారు. జీవితం ఆనందమయంగా ఉండాలంటే సుదర్శన క్రియను సాధన చేయాలని సూచించారు. సుదర్శన క్రియతో శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడంతో పాటు వ్యక్తిగత సంబంధాలను బలోపేతం చేసుకోవచ్చని తెలిపారు. ఒత్తిడి వల్ల కలిగే సమస్యలను తగ్గించుకోవడంలో యోగా, ధ్యానం ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, అద్దెల లింగారెడ్డి, బెల్లంకొండ రఘు, ఆవుల రమేష్, మెట్టు నాగశంకర్, వలిగొండ సత్యనారాయణ, నరసింహ, ప్రశాంత్, అశోక్, వెంకన్న, దివాకర్, లింగయ్య, శంకరయ్య, రమేష్, వెంకటేష్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమకారులకు శాసనమండలిలో అవకాశం కల్పించాలి

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం

### టి యు ఎఫ్ ఆధ్వర్యంలో 'మన ఓటు?మన గొంతుక' ప్రచారం

**రామన్నపేట, అక్టోబర్ 11 (జనంసాక్షి):** తెలంగాణ ఉద్యమకారులకు శాసనమండలిలో ప్రాతినిధ్యం కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టి యు ఎఫ్) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం రామన్నపేటలో 'మన ఓటు?మన గొంతుక' కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు చేసిన త్యాగాలను గుర్తించి, చట్టసభల్లో వారికి అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజయ్య, మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.కె. చాంద్, మండల అధ్యక్షుడు నోముల శంకర్, ఉపాధ్యక్షుడు బొడ్డుపల్లి లింగయ్య, జిల్లా నాయకులు రెబ్బాసు రాములు, డాక్టర్ కొండ మల్లేశం గౌడ్, గడ్డం యాదగిరి, చోల్లేటి పాండురంగాచారి, మాజీ ఉపసర్పంచ్ గంగాపురం యాదయ్య, మద్దెగల్ల నరసింహ, కైరం కొండసంతోష్, పెండంరవీందర్, స్కైలాబ్,బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ తండాలో మహాలక్ష్మమ్మతల్లికి ప్రత్యేక పూజలు

### రూ.65 వేలతో అమ్మవారి విగ్రహాన్ని అందించిన జాలే నరసింహారెడ్డి

**చందంపేట అక్టోబర్ 11(జనంసాక్షి)** మండలంలోని సేవాలాల్ తండా గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయంలో ప్రతిష్ఠించిన మహాలక్ష్మమ్మతల్లి విగ్రహాన్ని సుమారు రూ. 65 వేల సొంత సహకారంతో అందించిన పీఏసీఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి ఆదివారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జాలే నరసింహారెడ్డి మాట్లాడుతూ మహాలక్ష్మమ్మతల్లి దివ్య ఆశీస్సులతో దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.అనంతరం గ్రామ ప్రజలు జాలే నరసింహారెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. గ్రామ ప్రజలు అడిగిన వెంటనే స్పందించి, అమ్మవారి విగ్రహం ఏర్పాటుకు సహకారం అందించిన జాలే బ్రదర్స్ నరసింహారెడ్డి, తిలక్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి కుటుంబ సభ్యులపై మహాలక్ష్మమ్మతల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పార్వతీ చందు నాయక్, మాజీ సర్పంచ్ అంజయ్య, బావోజి సూర్య, ఇప్ప తిరుపతిరెడ్డి, వెంకులు, శ్రీను, ఆంజనేయులు, జబ్బర్, స్వామి, మంగు తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థి దశ నుంచే తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర

### చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తాడూరు పరమేష్‌కు ఘన సన్మానం

**చౌటుప్పల్, అక్టోబర్ 11(జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా విద్యార్థి దశ నుంచే ఉద్యమ బాట పట్టి, అలుపెరుగని పోరాటం చేసిన తెలంగాణ ఉద్యమ నాయకుడు, చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తాడూరు పరమేష్‌ను బీఆర్ఎస్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఉస్మానియా విశ్వవిద్యాలయం లో న్యాయవిద్యను అభ్యసిస్తున్న సమయంలోనే తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పరమేష్ చురుకుగా పాల్గొన్నారు. ఓయూ విశ్వవిద్యాలయంతో పాటు చౌటుప్పల్ ప్రాంతంలోనూ అనేక విద్యార్థి ఉద్యమాలకు ఆయన నాయకత్వం వహించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలనే లక్ష్యంతో జరిగిన ఉద్యమాల్లో ముందుండి పోరాడి, రాష్ట్ర సాధన కోసం జైలు జీవితాన్ని సైతం గడిపిన విషయాన్ని ఈ సందర్భంగా పలువురు గుర్తు చేసుకున్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన ఉద్యమ సేవలను గుర్తిస్తూ, బీఆర్ఎస్ పార్టీ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తాడూరు పరమేష్‌ను పార్టీ జిల్లా కమిటీ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన క్రియాశీలక పాత్రను ఈ సందర్భంగా కొనియాడారు. తెలంగాణ సాధన కోసం విద్యార్థి దశ నుంచే పోరాటం చేసి, నేడు చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా, న్యాయవాదిగా సేవలందిస్తున్న తాడూరు పరమేష్‌కు జరిగిన ఈ సన్మానం.. ఉద్యమకారులందరికీ దక్కిన గౌరవంగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా కమిటీ నాయకులు, పలువురు సీనియర్ న్యాయవాదులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**సూర్యాపేట(జనంసాక్షి):** ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని శాంతినగర్ లోని శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో తొలిరోజు బాలాత్రిపుర సుందరి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చింది.ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పల గురునాథం నేతృత్వంలో విగ్రహదాత గజ్జల రవీందర్ రజిత దంపతులు పూజలు నిర్వహించి బాలార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఉప్పల వెంకటేశ్వర్లు, జనార్ధన్, సంతోష్, గుండా రమేష్, తల్లాడ వెంకటేశ్వర్లు,గజ్జల హరీష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గుండె వైద్య శిబిరం

**సూర్యాపేట( జనంసాక్షి):** సంవత్సరానికి ఒకసారి గుండె పరీక్షలు చేయించుకోవాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని వినూత్న ఆసుపత్రిలో ఆయన ఆధ్వర్యంలో షెటిల్ ప్లేయర్‌లకు ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 మందిలో ఎనిమిది మందికి సమస్యలు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. సమస్యలను ముందస్తుగా గుర్తించి వారిని ఎంజియోగ్రామ్ చేయించుకొని చికిత్స పొందాలని సూచించినట్లు తెలిపారు.మద్యం, పొగ సేవించరాదన్నారు.ప్రతి రోజు వ్యాయామం చేయాలన్నారు. శిబిరానికి సహకారం అందించిన వినూత్న ఆసుపత్రి యాజమాన్యం నగేష్‌ను అభినందించారు.ఈ సందర్భంగా ఈసీజీ, టూడీ ఈకో పరీక్షలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వరప్రసాద్, డాక్టర్ మురళి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కనకదుర్గమ్మ సేవలో కరుణాకర్ రావు దంపతులు

### బొల్లారంలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



గుర్రంపోడు, అక్టోబర్ 11, (జనంసాక్షి) గుర్రంపోడు మండలం బొల్లారం గ్రామంలో శ్రీ కనకదుర్గ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. నవరాత్రి మహోత్సవాల తొలిరోజున శ్రీ కనకదుర్గ దేవిని శ్రీ బాలా త్రిపురసుందరీ దేవి అవతారంలో అత్యంత రమణీయంగా అలంకరించారు.ఉత్సవాల ప్రారంభం సందర్భంగా ఆలయంలో ఉదయాన్నే విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, మరియు కలశస్థాపన (ఘటస్థాపన) శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం లేత గులాబీ రంగు వస్త్రాలతో అలంకృతురాలైన బాలా త్రిపురసుందరీ దేవికి అర్చకులు ప్రత్యేక అర్చనలు, హారతులు సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలను నివేదించారు.ఈ విశేష పూజా కార్యక్రమాల్లో వి కె ఆర్ కన్స్ట్రక్షన్ అధినేత, విగ్రహ దాత అయిన వెల్గపూరి కరుణాకర్ రావు ? శ్రీలత దంపతులు, మరియు గ్రామ సర్పంచ్ వెల్గపూరి రాంబాబు రావు ? హేమలత దంపతులు, మరియు ప్రముఖులు గుణగంటి చంద్రశేఖర రావు, యాదగిరి అమ్మ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ స్వాములు, గ్రామస్తులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.తొలిరోజు పూజల్లో బొల్లారం గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో విలసిల్లింది. రాబోయే ఎనిమిది రోజులు కూడా అమ్మవారు రోజుకోక విశేష అవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

# ధర్మాపురం ఎస్సీ కాలనీలో డ్రైనేజీ కష్టాలు

- ◆సమస్య పరిష్కారంలో అధికారుల మధ్య బంతి ఆట!
- ◆క్షేత్రస్థాయికి రాని రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు
- ◆మురుగునీటితో రోగాల భయం..
- ◆తక్షణమే స్పందించాలని ప్రజాప్రతినిధుల డిమాండ్





**మాడ్గులపల్లి అక్టోబర్ 11 (జనంసాక్షి):**
మాడ్గులపల్లి మండలం ధర్మాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీ ప్రజలు అనుభవిస్తున్న డ్రైనేజీ కష్టాలపై పత్రికల్లో వరుస వార్తలు వస్తున్నప్పటికీ, మండల స్థాయి అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు వార్తలు రావడం, వినతిపత్రాలు అందుకోవడం తప్ప ఇప్పటివరకు రెవెన్యూ అధికారులు గానీ, పంచాయతీరాజ్ అధికారులు గానీ క్షేత్రస్థాయికి వచ్చి పర్యవేక్షించకపోవడంపై కాలనీవాసులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

**అధికారుల దాగుడుమూతలు నలిగిపోతున్న జనం**

రెండు గ్రామాల సరిహద్దు వివాదాన్ని సాకుగా చూపిస్తూ రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు ఒకరిపై ఒకరు బాధ్యతలను నెట్టేసుకుంటున్నారని స్థానిక ప్రజాప్రతినిధులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. ఇది మా పరిధి కాదు రెవెన్యూ పరిధి అని పంచాయతీరాజ్ అధికారులు, ఇది పంచాయతీకి సంబంధించిన విషయమే అని రెవెన్యూ అధికారులు చెబుతూ బాధ్యతల నుంచి తప్పుకోవడమే తప్ప సమస్యను కొలిక్కి తెచ్చేందుకు ఏ ఒక్కరూ చొరవ చూపడం లేదు ఈ విధంగా రెండు విభాగాల అధికారులు బంతి ఆట ఆడుతుండటంతో కాలనీ వీధులు మురుగుకూపాలుగా మారి బాధితులు నరకయాతన అనుభవిస్తున్నారు

**రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు వస్తేనే సమస్యకు పరిష్కారం!**

సరిహద్దు వివాదం కారణంగా కాలువలో వేసిన మట్టి పూడిక తీయక, మురుగునీరు ముందుకు సాగక ఇళ్ల ముందే నిలిచిపోయి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది ఈ తీవ్రమైన సమస్యపై స్థానిక ప్రజాప్రతినిధులు స్పందిస్తూ రెవెన్యూ పంచాయతీరాజ్ అధికారులు ఇద్దరూ కలిసి స్వయంగా క్షేత్రస్థాయికి వచ్చి పర్యవేక్షిస్తే తప్ప ఈ సమస్య పరిష్కారం కాదు అని అధికారులకు స్పష్టంగా తెలియజేసినట్లు సమాచారం రెండు శాఖల అధికారులు ఉమ్మడిగా క్షేత్రస్థాయిలో సరిహద్దుల సర్వే నిర్వహించి, కాలువ పూడిక తొలగిస్తేనే కాలనీకి విముక్తి లభిస్తుందని తేల్చిచెబుతున్నారు.

**విజృంభిస్తున్న రోగాలు తక్షణమే స్పందించాలి!**

మురుగు నీరు నిల్వ ఉండటంతో కాలనీలో డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వంటి ప్రమాదకర విషజ్వరాలు విరుచుకుపడు తున్నాయి. చిన్నారులు, వృద్ధులు రోగాల బారిన పడుతూ ఆస్పత్రుల పాలవుతుంటే పేద కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి ఇప్పటికైనా రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు తక్షణమే స్పందించి ధర్మాపురం ఎస్సీ కాలనీని పర్యవేక్షించి, డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ప్రజాప్రతినిధులు, కాలనీవాసులతో కలిసి మండల కేంద్రం వద్ద పెద్ద ఎత్తున నిరసన తెలుపుతామని హెచ్చరిస్తున్నారు.



## అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన కాటం వెంకటేశం దంపతులు

**చిట్యాల ,అక్టోబర్ 11 (జనంసాక్షి):**
నల్గొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాటం వెంకటేశం, పద్మ దంపతులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి బంగారు ముక్కుపుడకను కానుకగా సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీన ఆలయంలో చండీయాగం నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామంపై అమ్మవారి కృపాకటాక్షాలు ఉండాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరూ చండీయాగంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ పూజా కార్యక్రమంలో ఏదుల ప్రభాకర్ రెడ్డి దంపతులు, మా రెడ్డి తిరుమలరెడ్డి దంపతులు, పొట్లపల్లి సుభాష్ దంపతులతో పాటు నారాయణ రమేష్, తాటి చంద్రమౌళి, ఏర్పుల నరసింహ, మర్రి హరీష్ రెడ్డి, కురు యాదయ్య, ఆనగంటి లింగస్వామి, ఏర్పుల వెంకన్న, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ భక్తులు పాల్గొన్నారు.

## నేరేడుచర్లలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

### బాలా త్రిపుర సుందరీ దేవిగా దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ

**నేరేడుచర్ల అక్టోబర్ 11( జనంసాక్షి):**



దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నేరేడుచర్ల పట్టణంలోని విజయదుర్గ ఆలయంలో ఆదివారం ఆధ్యాత్మిక సందడి నెలకొంది. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని డప్పుల మోతలు,మేళతాళాల నడుమ ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చి,ప్రత్యేక పూజల అనంతరం ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా సీఐ చరమంద రాజు ఆలయ ప్రాంగణంలో అమ్మవారి జెండాను ఆవిష్కరించారు. అనంతరం వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ అమ్మవారిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని శివాలయం, శివాజీ నగర్,పాత నేరేడుచర్ల,రామాపురం, ఆటోనగర్,నరసయ్య గూడెం తదితర ప్రాంతాలలో అమ్మవారిని ప్రతిష్టించారు. దేవీ శరన్నవరాత్రులలో తొలిరోజు కనకదుర్గమ్మ అమ్మవారు బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయానికి తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొణతం చిన వెంకట్ రెడ్డి,కొణతం ఆదిరెడ్డి,నాదెండ్ల శ్రీధర్,రామ్మోహన్ ఎస్సై గోపాల్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు,పట్టణ ప్రముఖులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఆడకుండా అడ్డుకున్నారు కులం పేరుతో దూషించారు

## ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద చర్యలు తీసుకోవాలని బాధిత మహిళల ఫిర్యాదు

**ఆత్మకూరు(ఎం) అక్టోబర్ (11) (జనంసాక్షి):**
మండలం లో ని టి. రేపాక గ్రామంలో బతుకమ్మ ఆడకుండా అడ్డుకుని, కులం పేరుతో దూషించారని ఆరోపిస్తూ ఎస్సీ (మాదిగ) సామాజిక వర్గానికి చెందిన మహిళలు ఆత్మకూరు పోలీసులకు ఆదివారం రోజున ఫిర్యాదు చేశారు. ఈ నెల 10 వ తేదీ రోజు రాత్రి బతుకమ్మ ఆడుతుండగా లైట్లు, డీజే నిలిపివేసి, నిమజ్జనం అనంతరం తమ కుటుంబ సభ్యులపై దాడికి ప్రయత్నించారని ఆరోపించారు. బాధ్యులపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద చర్యలు తీసుకుని, తమకు రక్షణ కల్పించాలని కోరారు. బాధితులకు న్యాయం చేయాలని అంబేద్కర్ యువజన సంఘం విజ్ఞప్తి చేసింది.






## ఘనంగా ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**సూర్యాపేట (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని శ్రీసంతోషిమాత దేవాలయంలో కలశ స్థాపనతో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ సత్యసాంబశివుడు, సంతోషిమాత, లక్ష్మీ గణపతి ఆంజనేయస్వామి, సంతాన నాగదేవత, మానసా దేవి అమ్మవారి మూలమూర్తులకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. తెనాలికి చెందిన అన్నలూరు శ్రీహరిబాబు శిష్య బృందం ఆధ్వర్యంలో సంతోషిమాతను శ్రీ బాలత్రిపుర సుందరి దేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా ప్రణవ పతాకావిష్కరణ,కలశ స్థాపన, మండప ఆరాధన, గణపతి పూజ, కంకనధారణ, దీక్షా వస్త్రధారణ , శ్రీచక్ర కుంకుమార్చన పూజలు నిర్వహించారు. చండీ హోమం,రుద్ర హోమం, లలిత హోమంతో పాటు సామూహికంగా సౌందర్యలహరి, శివానందలహరి పారాయణం,సుహాసిని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు బ్రహ్మాండ్లపల్లి మురళీధర్, ప్రధాన కార్యదర్శి పబ్బా ప్రకాశరావు, కోశాధికారి కొత్త మల్లికార్జున్, కన్వీనర్ నరేంద్రుని విద్యాసాగర్ రావు, సహాయ కార్యదర్శి దేవరశెట్టి సోమయ్య, ఉత్సవ నిర్వాహకులు గోపారపు రాజు,బ్రాహ్మాండ్లపల్లి నాగమణి, బోనగిరి నాగలక్ష్మి, తల్లాడ రమాదేవి,కంచర్ల లీల, కొల్లూరు రత్నమాల, ఓరుగంటి కనకరత్నం, అర్చకులు అశోక్ మిశ్రా, రాఘవచార్యులు దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానంతో ఆకలి తీర్చడం అభినందనీయం

**సూర్యాపేట (జనంసాక్షి):**



అన్నదానంతో ఆకలి తీర్చడం అభినందనీయమని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు. మహాలయ పక్ష అమావాస్య తిథి సందర్భంగా జిల్లా కేంద్రంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం సమీపంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి104ఏ రీజియన్ 5 ఆర్సీ యామా సంతోష్ ఆధ్వర్యంలో వాసవి యూత్ క్లబ్, భానుపురి సేవా బృందం సౌజన్యంతో దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నారు. అన్నదానంతో ఇతరుల కడుపు నింపడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరు సేవాగుణాన్ని అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, వాసవి క్లబ్ ల సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మనిషి వెంట వచ్చేది ఆస్తులు కావు.. చేసిన సత్కర్మలే
## డా. చిలకల శ్రీనివాస్ యాదవ్

**చౌటుప్పల్ బాలాజీ ఆలయంలో భక్తిశ్రద్ధలతో భవానీ మాలధారణ**

**వ్యసనాలకు దూరంగా ఉంటూ, సన్మార్గంలో నడవాలని యువతకు పిలుపు**



**చౌటుప్పల్, అక్టోబర్ 11(జనంసాక్షి):** సృష్టికి మూలమైన పరమశక్తి అనుగ్రహంతోనే మానవజాతికి శాంతి, సౌభాగ్యాలు లభిస్తాయని బీసీవై పార్టీ తెలంగాణ రాష్ట్ర పీఏసీ సభ్యులు, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర వైస్ చైర్మన్ డా.చిలకల శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. స్థానిక చౌటుప్పల్ బాలాజీ దేవాలయంలో ఆదివారం ఆయన అత్యంత భక్తిశ్రద్ధలు, నియమనిష్టలతో శ్రీ భవానీ మాత దీక్షా మాలధారణ గావించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, భారతీయ ఋషులు ప్రబోధించిన వేదజ్ఞానం, ఆధ్యాత్మిక ఆచారాలు మానవ జీవితాన్ని సక్రమ మార్గంలో నడిపించే దిక్సూచులని పేర్కొన్నారు. తాత్కాలిక స్వార్థం కోసం కాకుండా, సనాతన సంప్రదాయాల విలువను గుర్తించి ఆచరించినప్పుడే మానవ జన్మకు సార్థకత చేకూరుతుందని చెప్పారు.

**నిజాయితీయే రక్షాకవచం:**
"మనిషి జీవితాంతం ఎంత సంపద కూడబెట్టినా, ఎంతటి ఉన్నత పదవులను అలంకరించినా ఆఖరి క్షణంలో తన వెంట తీసుకెళ్లేది ఏమీ ఉండదు. మనం జీవించిన తీరు, ఆపదలో ఉన్నవారికి చేసిన సహాయం, సమాజంపై చూపిన సద్భావ ప్రభావమే మనకు శాశ్వత గుర్తింపుగా నిలుస్తాయి" అని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. ఎవరినీ మోసగించకుండా, ఇతరుల శ్రమను దోచుకోకుండా బతకడమే అసలైన పుణ్యమన్నారు. మనం చేసే అక్రమాల ఫలితం అమాయక కుటుంబ సభ్యులపై, బిడ్డలపై పడకూడదని, చట్టాన్ని గౌరవిస్తూ న్యాయబద్ధంగా జీవించడమే ప్రతి పౌరుడి ధర్మమని ఆయన పిలుపునిచ్చారు. ప్రతీకారాలు, ఘర్షణలతో సమస్యలు సమసిపోవని, సంయమనం, చట్టబద్ధమైన చర్చల ద్వారానే పరిష్కారం సాధ్యమని హితవు పలికారు.

**యువతే దేశ సంపద:**
నేటి యువత భవితకు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, వ్యసనాలు, అసాంఘిక కార్యకలాపాలు, నేర ప్రవృత్తికి పూర్తిగా దూరంగా ఉండాలని కోరారు. ఉన్నత విద్య, వృత్తి నైపుణ్యాలు, ఉపాధి, కుటుంబ బాధ్యతలు, దేశ సేవలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, మహిళల పట్ల అపారమైన గౌరవం కలిగి ఉండాలని మార్గదర్శనం చేశారు. ప్రజాసేవే పరమావధి: బీసీవై పార్టీ రాష్ట్ర పిఎసి సభ్యుడిగా యువత ఉపాధి, సామాజిక న్యాయం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తానని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. అలాగే హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర వైస్ చైర్మన్‌గా ప్రజల హక్కులు, ఆత్మగౌరవం, సమానత్వం పరిరక్షణకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కుల, మత, ప్రాంతీయ భేదాలు లేకుండా అట్టడుగు వర్గాలకు సేవ చేయడమే తన జీవిత ధ్యేయమని, తన మాటల వల్ల ఒక్క యువకుడు మారినా తన దీక్ష, జీవితం ధన్యమైనట్లేనని డాక్టర్ చిలకల శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.

## ప్రారంభమైన దేవి నవరాత్రి ఉత్సవాలు

◆బాల త్రిపుర సుందరీ దేవిగా అమ్మవారు

◆ గణపతి పూజ కలశస్థాపనతో ఉత్సవాలు ప్రారంభం

◆ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల



**చిట్యాల, అక్టోబర్ 11 (జనం సాక్షి):** చిట్యాల పట్టణంలోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. గణపతి పూజ కలశస్థాపనతో ఉత్సవాలకు నాంది పలికారు. మొదటిరోజు పసుపు ఎరుపు వస్త్రంతో అమ్మవారిని శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా అలంకరించారు. చక్కెర పొంగలిని నైవేద్యంగా సమర్పించారు. ఈనెల 20వ తేదీ వరకు రోజుకొక్క అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తారు. ఆలయ కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ అన్ని ఏర్పాట్లు చేశారు. ముఖ్య అతిథులుగా వీరేశం దంపతులు: దుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలకు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పుష్ప దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ వారికి ముందుగా ఘన స్వాగతం పలికి, సత్కరించారు. అనంతరం వారు ఆలయం లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్య క్రమం లో మునిసిపల్ చైర్ పర్సన్ పందిరి గీత రమేష్, వైస్ చైర్పర్సన్ గుండెబోయిన శ్రీ లక్ష్మి సైదులు, కౌన్సిలర్లు నాగిల్ల సుధాకర్, గాలి యాదమ్మ లింగయ్య, బొబ్బల సందీప రామ్ రెడ్డి, ఏర్పుల పరమేష్, దేశపాక లత రాజేష్, కుక్కల మోహన్, కో ఆప్షన్ సభ్యులు ఇమ్రాన్, బెల్లి సత్తయ్య నాయకులు పోకల దేవదాసు, జడల చిన్న మల్లయ్య, ఎద్దులపురి కృష్ణ, పార్టీ నర్సిరెడ్డి, గుడిపాటి లక్ష్మీనరసయ్య, వనమా వెంకటేశ్వర్లు, పార్టీ మాధవరెడ్డి, ఎస్కే ఇబ్రహీం, పుల్లెంల కోటయ్య, పంతంగి వెంకన్న, సిల్వేరు మౌనిక శేఖర్, కొసనం అశోక్, వేముడాల యాదయ్య, గాలి యాదగిరి, చొల్లేటి శ్రీకాంత్, అర్చకులు వాసుదేవ శర్మ, గోవింద్ శర్మ, పవన్ కుమార్ ఆచార్యులు, దుర్గేష్ శర్మ, శుభం శర్మ, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. దేవస్థానం కమిటీ డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకాంత నరసింహారెడ్డి, రుద్రారపు లింగస్వామి, జిట్టా సాయిలు, బెలిదె సత్యనారాయణ, ఏళ్ల మాధవి బయ్యన్న, కుమ్మరి దేవి రవి, ఆలయ అధికారి ఏనుగు నరసింహారెడ్డి, సేవకులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న మిత్రుడికి రూ.85 వేల ఆర్థిక సాయం

**చౌటుప్పల్, అక్టోబర్ 11 (జనంసాక్షి):** చిన్ననాటి స్నేహితుడు అనారోగ్యంతో బాధపడుతుండటంతో చౌటుప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1984?85 పదో తరగతి పూర్వ విద్యార్థులు మానవత్వాన్ని చాటుకున్నారు. లింగోజిగూడెంకు చెందిన రాచకొండ బ్రహ్మచారి రెండు నెలల క్రితం పక్షవాతానికి గురికావడంతో వైద్య ఖర్చుల కోసం ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న స్నేహితులు స్పందించారు. తోటి విద్యార్థులు, గురువుల సహకారంతో రూ.85 వేల ఆర్థిక సాయం సేకరించి బ్రహ్మచారి కుటుంబానికి అందజేశారు. ఆపదలో ఉన్న మిత్రుడిని ఆదుకున్న పూర్వ విద్యార్థులను గురువులు అభినందించారు.



## కరెంట్ కష్టాల్లో కాడిపట్టిన చేయి ఎండిపోతున్న పొలాలు, రోడ్డున పడుతున్న రైతన్నలు!

**○మాడుగులపల్లి మండలంలో విద్యుత్ కోతల దెబ్బకు మాడిపోతున్న పంటలు**

**○జనరేటర్లు, ట్రాక్టర్లతో బోర్లు విపరీతంగా పెరుగుతున్న డీజిల్ భారం**

**○అదనంగా మరో 3 గంటల కరెంట్ ఇవ్వాలని నిరసన కాక**

**○పట్టించుకోని పాలకులు, అధికారులు.. రైతుల ఆగ్రహం**

**మాడుగులపల్లి అక్టోబర్ 11( జనం సాక్షి):** నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలంలో ఏ ఊళ్లో చూసినా ఏ రచ్చబండ దగ్గర విన్నా ఒక్కటే చర్చ! అదే అరకొర కరెంట్, ఎండిపోతున్న పంటల రోదన పంటలు చేతికి వచ్చే కీలక సమయంలో కరెంట్ కోతలు విధిస్తుండటంతో కళ్లముందే పంటలు ఎండిపోయి నాశనమవుతుంటే రైతన్నలు గుండెలు పగిలేలా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆరుగాలం కష్టపడి, అప్పులు తెచ్చి సాగు చేసిన భూములు నీరు అందక నెర్రలు వారుతుంటే ఏం చేయాలో పాలుపోక దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.

**డీజిల్ మంటలు.. విపరీతమైన భారం!**
విద్యుత్ సరఫరా సరిగా లేకపోవడంతో పంటలను కాపాడుకోవడానికి రైతులు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు కొన్ని గ్రామాల్లో అయితే పరిస్థితి మరీ ఘోరంగా ఉంది. కరెంట్ కోసం ఎదురుచూసి వేసారిన రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో ట్రాక్టర్ ఇంజన్లు, జనరేటర్లను బోరు బావులకు అనుసంధానించి నీటిని తోడుతున్నారు. నిత్యం లీటర్ల కొద్దీ డీజిల్ వాడాల్సి రావడంతో రోజువారీ ఖర్చు వేలల్లోకి చేరుతోంది
ఇప్పటికే ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల ఖర్చులతో కుదేలైన రైతులకు ఈ డీజిల్ భారం గోరుచుట్టుపై రోకలిపోటులా మారింది
తెలిసీ తెలిసి ఈ ప్రభుత్వం, అధికారులు మమ్మల్ని పట్టించుకోకపోవడం దారుణం అని పలువురు రైతులు బహిరంగంగానే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

**కనీసం 2-3 గంటల అదనపు విద్యుత్ ఇవ్వలేరా?**
మండలంలో ప్రస్తుతం ఇస్తున్న విద్యుత్ సమయం ఏమాత్రం సరిపోవడం లేదని రైతులు తెగేసి చెబుతున్నారు. పొలాలకు నీరు పారకముందే కరెంట్ నిలిచిపోతుండటంతో పైర్లు ఎండిపోతున్నాయి
మాకేం ఉచితాలు వద్దు పంట బతికేలా సరిపడా కరెంట్ ఇస్తే చాలు కనీసం ప్రస్తుతం ఇస్తున్న సమయానికి అదనంగా మరొక రెండు లేదా మూడు గంటల విద్యుత్ సరఫరా పెంచినా నాట్లు, పైర్లు కాపాడుకుంటాం విద్యుత్ కోతలు లేకుండా నాణ్యమైన త్రీ–ఫేజ్ కరెంట్ ఇవ్వండి అని స్థానిక రైతులు వేడుకుంటున్నారు



**పాలకులారా, అధికారులారా తక్షణమే స్పందించండి!**
పంటలు పూర్తిగా ఎండిపోతే మండలంలో వందలాది నిరుపేద రైతు కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని గ్రామాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది ఇప్పటికైనా స్థానిక విద్యుత్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు మండలంలోని విద్యుత్ సరఫరా వేళలను పెంచి, నాణ్యమైన కరెంట్ ఇచ్చి పంటలను, రైతుల జీవితాలను కాపాడాలని మాడుగులపల్లి మండల వ్యవసాయదారులు ముక్తకంఠంతో విజ్ఞప్తి చేస్తున్నారు.